teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 32 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 6 జూలై 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## టెట్ ప్రాథమిక కీలు విడుదల

### కీతో పాటు అందుబాటులో రెస్పాన్స్ షీట్లు

### ఈ నెల 8 వరకు అభ్యంతరాలకు అవకాశం



హైదరాబాద్, జులై 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణ టెట్ ప్రాథమిక కీలు విడుదలైంది. అంతే కాకుండా కీ లతో పాటు రెస్పాన్స్ షీట్లను కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. విద్యాశాఖ అధికారిక వెబ్ సైట్ నుండి వీటిని డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉంది. ఈ నెల 8వ తేదీ వరకు

మిగతా 2 లో



### నేటి పంచాంగం వారం వర్జం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఉత్తరాయణం, గ్రీష్మ రుతువు, ఆషాఢ మాసం
తిథి: శుక్ల పక్ష ఏకాదశి రాత్రి 10:45 వరకు, తదుపరి ద్వాదశి.
నక్షత్రం: విశాఖ ఉదయం 07:10 వరకు, తదుపరి అనూరాధ.
యోగం: శుక్ల రాత్రి 11:30 వరకు, తదుపరి బ్రహ్మ.
కరణం: గరజి ఉదయం 09:30 వరకు, తదుపరి వణిజ.
సూర్యోదయం: ఉదయం 05:46
సూర్యాస్తమయం: సాయంత్రం 06:50
రాహుకాలం: ఉదయం 09:00 నుండి 10:30 వరకు
యమగండం: మధ్యాహ్నం 01:30 నుండి 03:00 వరకు
దుర్ముహూర్తం: ఉదయం 05:46 నుండి 07:29 వరకు
అమృత ఘడియలు: సాయంత్రం 05:30 నుండి 07:00 వరకు
శుభ సమయం: మధ్యాహ్నం 12:00 నుండి 12:45 వరకు




### నేటి కోడి గుడ్ల ధరలు

కోడి గుడ్ల ధరలు (హెూల్ సేల్, రిటైల్)
**హైదరాబాద్:**
ఒక గుడ్డు: సుమారు ₹5.60 నుండి ₹5.75 వరకు
30 గుడ్ల ట్రే: సుమారు ₹168 నుండి ₹172.50 వరకు
100 గుడ్లు: సుమారు ₹560 నుండి ₹575 వరకు
**రిటైల్ ధరలు:**
ఒక గుడ్డు: సుమారు ₹5.80 నుండి ₹6.20 వరకు
డజను గుడ్లు: సుమారు ₹69.60 నుండి ₹74.40 వరకు
30 గుడ్ల ట్రే: సుమారు ₹175 నుండి ₹188 వరకు
**వరంగల్:**
హెూల్ సేల్ ధరలు (%చీజుజజ% ధరలు):
ఒక గుడ్డు: సుమారు ₹5.77 వరకు
30 గుడ్ల ట్రే: సుమారు ₹173.10 వరకు
100 గుడ్లు: సుమారు ₹577 వరకు
**రిటైల్ ధరలు:**
ఒక గుడ్డు: సుమారు ₹6.00 నుండి ₹6.30 వరకు
డజను గుడ్లు: సుమారు ₹72.00 నుండి ₹75.60 వరకు
30 గుడ్ల ట్రే: సుమారు ₹180 నుండి ₹190 వరకు

### నేటి బంగారం ధరలు (10 గ్రాములకు)



**హైదరాబాద్:**
22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు):
సుమారు ₹90,600 - ₹91,050
24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు):
సుమారు ₹95,130 - ₹99,330
వరంగల్:
22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు):
సుమారు ₹90,519 - ₹91,089
24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు):
సుమారు ₹98,749 - ₹99,369



## హెల్మెట్ల విషయంలో కేంద్రం కీలక నిర్ణయం

- ఇండియన్ స్టాండర్డ్స్ సర్టిఫికెషన్ లేకుండా అమ్మొద్దు
- తయారు, విక్రయదారులపై చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ



02

నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా తయారవుతున్న, అమ్ముడవుతున్న హెల్మెట్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ సర్టిఫికెషన్ లేకుండా హెల్మెట్లను తయారు చేసే సంస్థలు, విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినియోగదారుల వ్యవహారాల శాఖ రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది.

## రైతులకు AI టెక్నాలజీతో ఆధునిక వ్యవసాయం



02

- కృషివాస్ సంస్థతో ప్రభుత్వ భాగస్వామ్యం
- పంటల సంరక్షణకు నూతన ఆవిష్కరణ
- శాటిలైట్ ఇమేజింగ్‌తో పంట తెగుళ్ల ముందస్తు గుర్తింపు
- పొలం దగ్గరికి వెళ్లకుండానే పంట స్థితిగతుల సమాచారం
- 60కి పైగా పంటలకు మద్దతు.. ఆండ్రాయిడ్, వెబ్‌సైట్‌లో యాప్
- సాంకేతికతను వినియోగించుకోవాలని విజ్ఞప్తి
- మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు పిలుపు



## సీఎంకే 72 గంటల సమయం ఇస్తున్నాం

- రైతు సంక్షేమంపై సవాల్‌కు సిద్ధం
- ప్రిపేర్ అయి రండి.. చర్చ ఎక్కడ పెడుతారో మీ.. ఇష్టం
- సీఎం సవాల్ పై కేటీఆర్ సంచలన వాఖ్యలు

02

## ఉద్యోగుల పని వేళలలో సవరణ

- రోజుకు 10 గంటల వరకు పని చేసేందుకు అనుమతి
- వారంలో పని వేళలు 48 గంటలు మించరాదు
- పరిమితి దాటితే ఓటీ వేతనం చెల్లింపు
- 6 గంటల్లో కనీసం అరగంట విశ్రాంతి
- ఈ మేరకు తాజాగా ఉత్తర్వులు జారీ
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా..




తెలంగాణ బ్యూరో, జులై 05 (తీన్మార్ న్యూస్): వ్యాపార వాణిజ్య కేంద్రాల్లో పని గంటల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల పని వేళల పరిమితిని సవరించింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో

మిగతా 2 లో



## చిన్నారులపై లైంగిక హింస కేసుల్లో కఠినంగా శిక్షిస్తాం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం
- చిన్నారులపై లైంగిక హింసను ఖండించాలి

హైదరాబాద్, జులై 05 (తీన్మార్ న్యూస్): చిన్నారులపై లైంగిక హింస కేసుల్లో నిందితుల పట్ల తమ ప్రభుత్వం ఎలాంటి దయాదాక్షిణ్యాలు చూపబోదని అలాంటి వారిని కఠినంగా శిక్షిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. చిన్నారులపై లైంగిక హింసను

మిగతా 2 లో



## మంత్రి సీతక్కకు మావోయిస్టుల హెచ్చరిక లేఖ

- తాజాగా స్పందించిన మావోయిస్టు పార్టీ
- మంత్రి సీతక్కపై ప్రకటన చేయలేదని జగన్ స్పష్టం
- మానసిక యుద్ధంలో భాంగగానే దుష్ప్రచారం కొనసాగుతోంది

తెలంగాణ బ్యూరో, జులై 05 (తీన్మార్ న్యూస్): మంత్రి సీతక్కను హెచ్చరిస్తూ ఇటీవల మావోయిస్టులు లేఖ రాశారంటూ ప్రచారం కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ లేఖ విషయంలో తాజాగా మావోయిస్టు పార్టీ సంచలన ప్రకటన చేసింది. మంత్రి సీతక్కపై ప్రకటన మేం చేయలేదని స్పష్టం చేసింది. మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పేరుతో 26.06.2025న మంత్రి సీతక్కపై వచ్చిన పత్రిక ప్రకటనకు మా పార్టీకి ఎలాంటి

మిగతా 2 లో

## మేడారం జాతర పూజారుల సూచనలతో అభివృద్ధి చేపట్టాలి

### మేడారం మాస్టర్ ప్లాన్‌పై మంత్రి సీతక్క సమీక్ష

ములుగు, జులై 05 (తీన్మార్ న్యూస్): మేడారం మాస్టర్ ప్లాన్‌పై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. సమ్మక్క సారలమ్మ జాతర పూజారుల సలహా, సూచనలతో మేడారంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆదివాసీల విశ్వాసాలు, సమ్మక్క- సారలమ్మ

మిగతా 2 లో



## జులై 7న విడుదల కానున్న టీజీ ఐసెట్ ఫలితాలు

ఐసెట్ కన్వీనర్, రిజిస్ట్రార్ ఆచార్య రవి వెల్లడి

.. వివరాలు 2లో

## బీబీకా ఆలంలో మంత్రులు ప్రత్యేక ప్రార్థనలు

- మొహర్రం సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి
- ఊరేగింపు కోసం ఇప్పటికే అందుబాటులో ఏనుగు



02



## ఏడాది చివరికల్లా స్పెషాలిటీ హాస్పిటళ్లను ప్రారంభించాలి

### హాస్పిటల్ నిర్మాణాలపై మంత్రి దామోదర సమీక్ష

హైదరాబాద్, జులై 05 (తీన్మార్ న్యూస్): సనత్‌నగర్, అల్వాల్, కొత్తపేట టిమ్స్ హాస్పిటల్స్, వరంగల్ మల్టీ

మిగతా 2 లో

## మహిళలను మహారాణులుగా గౌరవించుకోవాలి

- మహిళా సాధికారతలో రాష్ట్రం రోల్ మోడల్‌గా నిలవాలి
- ప్రోత్సాహాన్ని మహిళా సంఘాలు అందిపుచ్చుకోవాలి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్, జులై 05 (తీన్మార్ న్యూస్): మహిళా సాధికారతలో తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్‌గా నిలవాలని, దేశం అంతా తెలంగాణ రాష్ట్రానికి వచ్చి చూసేలా ప్రభుత్వ అందిస్తున్న ప్రోత్సాహాన్ని మహిళా సంఘాలు అందిపుచ్చుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ప్రజాభవంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో

మిగతా 2 లో

# హెల్మెట్ల విషయంలో కేంద్రం కీలక నిర్ణయం



తెలంగాణ బ్యూరో, జులై 05 (తీన్మార్ న్యూస్): నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా తయారవుతున్న, అమ్ముడవుతున్న హెల్మెట్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ సర్టిఫికెషన్ లేకుండా హెల్మెట్లను తయారు చేసే సంస్థలు, విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినియోగదారుల వ్యవహారాల శాఖ రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాంటర్డ్స్ (బీఐఎస్) మేరకు ఐఎస్ఐ మార్క్ ఉన్న హెల్మెట్‌లను మాత్రమే వినియోగించాలని వాహనాదారులకు సూచించింది. దేశవ్యాప్తంగా 21 కోట్లకు పైగా దిచక్ర వాహనాలు ఉన్నాయని రైడర్ల భద్రత అత్యంత ముఖ్యం అని కేంద్రం స్పష్టం చేసింది. మోటరు వాహన చట్టం -1988 ప్రకారం హెల్మెంట్ ధరించడం తప్పని సరి అని ఈ సందర్భంగా కేంద్రం గుర్తు చేసింది. రోడ్డు పక్కన విక్రయించే అనేక హెల్మెట్‌లకు బీఎస్ఐ సర్టిఫికేషన్ లేదని, దీనివల్ల రోడ్డు ప్రమాదాలలో అనేక మంది మరణాలు సంభవిస్తున్నాయని డిపార్ట్‌మెంట్ గుర్తించింది. గత ఆర్థిక సంవత్సరంలో బీఐఎస్ స్టాండర్డ్ మార్క్ దుర్వినియోగం కోసం బీఐఎస్ 30కి పైగా సోదాలు నిర్వహించిందని వినియోగదారుల వ్యవహారాల శాఖ తన ప్రకటనలో తెలిపింది. ఢిల్లీలో జరిపిన ఒక ఆపరేషన్‌లో గడువు ముగిసిన లేదా రద్దు చేయబడిన లైసెన్స్‌లు కలిగిన తొమ్మిది తయారీదారుల నుండి రెండు వేల 500కు పైగా నిబంధనలు పాటించని హెల్మెట్‌లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది. హెల్మెంట్ల నాణ్యతను నిర్ధారించేందుకు 2021లోనే కేంద్ర ప్రభుత్వం ఒక క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్ ను అమల్లోకి తీసుకువచ్చింది.

దీని ప్రకారం బీఐఎస్ ప్రమానాలకు అనుగుణంగా ఉన్న ఐఎస్ఐ మార్క్ హెల్మెంట్ ను మాత్రమే విక్రయించాల్సి ఉంటుంది. జూన్ 2025 నాటికి భారతదేశం అంతటా 176 సంస్థలకు మాత్రమే నాణ్యమైన హెల్మెట్లు తయారు చేయడానికి బీఐఎస్ లైసెన్సులు ఉన్నాయని కేంద్రం స్పష్టం చేసింది.

## సీఎంకే 72 గంటల సమయం ఇస్తున్నాం

హైదరాబాద్, జులై 05 (తీన్మార్ న్యూస్): రైతు సంక్షేమంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌కు తాము సిద్ధమని సీఎంకే ప్రిపరేషన్‌కు టైమ్ కావాలంటే 72 గంటల సమయం ఇస్తున్నాం. ప్రిపేర్ అయి రండి.. చర్చ అసెంబ్లీలో పెడతారా లేక రేవంత్ రెడ్డి స్వగ్రామం కొండారెడ్డి పల్లిలో పెడతారా లేక కేసీఆర్ స్వగ్రామం చింతమడకలో మీ ఇష్టం.. ప్లేస్, టైమ్, డేట్ అన్ని సీఎం ఇష్టం.. మేం ఎప్పుడైనా రెడీ..? అని కేటీఆర్ సంచలన సవాల్ చేశారు. శనివారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. చర్చకు సీఎం రేవంత్ రెడ్డి ఒక్కరే వచ్చినా ఓకే వెంట కార్యకర్తలను తెచ్చుకున్నా ఓకే అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బేసిన్‌కు, బేసిక్‌కు తేడా తెలియని వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉన్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి స్థాయికి కేసీఆర్ అవసరం లేదని తాము చాలు అని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో తాము ఉద్యమం నడిపితే రేవంత్ రెడ్డి వచ్చాక నీళ్లను ఆంధ్రాకు, నిధులను ఢిల్లీకి, నియామకాలు ఆయన సన్నిహితులకు ఇచ్చుకుంటున్నారని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం చేసినట్లు రైతులకు ఎక్కడా, ఎవరూ చేయలేదన్నారు. సీఎం సభ పెట్టారు అంటే బూతులు, ఛాలెంజులు ఉంటాయని దుయ్యబట్టారు. కేసీఆర్ స్థాయి రేవంత్ రెడ్డిది కాదు. మీకు మేము చాలు అన్నారు. బనకచర్లతో గోదావరి నీళ్లను తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఆంధ్రా చర్యలకు రేవంత్ రెడ్డి వంతపాడుతున్నదంతా ప్రజలు చూస్తున్నారన్నారు. రైతులకు ఎవరు ఏం చేశారో ప్రజలకు తెలుసు. రైతు రాజ్యం ఎవరు తెచ్చారో చిన్నపిల్లాడిని అడిగినా చెప్తారు. పదేళ్లు రైతు కేంద్రంగా ప్రభుత్వం నడిపాం. కొమురం భీమ్ జిల్లాలో ఎరువుల బస్తా కోసం అనేక బాధలు పడుతున్నారు. ఎరువులు పంపిణీ చేతకాని మీరు కేసీఆర్ ను చర్చకు పిలుస్తారా అని విమర్శించారు. ఎన్నికల కోసమే రైతుభరోసా ఇచ్చారని ధ్వజమెత్తారు. అన్ని వర్గాలను మోసం చేసి ఇంకా బుకాయించాలని చూస్తే ప్రజలు నమ్మరన్నారని సీరియస్ కామెంట్స్ చేశారు.

## మంత్రి సీతక్కకు మావోయిస్టుల హెచ్చరిక లేఖ

మొదటి పేజీ తరువాయి

సంబంధం లేదని మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మావోయిస్టు పార్టీపై కొనసాగిస్తున్న పాశవిక ఆపరేషన్ కగార్ ను తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నదని ఎన్ కౌంటర్ లు ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదని లేఖలో పేర్కొన్నారు. అణచివేతల ద్వారా మావోయిస్టు పార్టీని నిర్మూలించడం సరైనది కాదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సంగతి ప్రజలందరికీ తెలిసిందేనని లేఖలో పేర్కొన్నారు. అయితే తెలంగాణలో మావోయిస్టు పార్టీ కార్యకలాపాలు లేకపోయినా పోలీసులు మాత్రం మావోయిస్టు పార్టీకి సహకారం అందించే ప్రజల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చెబుతోందని, మావోయిస్టు పార్టీ వస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ములుగు, భద్రాద్రి, కొత్తగూడెం, ఆసిఫాబాద్ జిల్లాలలో అమాయక ఆదివాసి ప్రజలను పోలీస్ స్టేషన్ లకు పిలిచి బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది తెలంగాణ ప్రజలు గమనించాలన్నారు.

**డీఎం లొంగుబాటు దుష్ప్రచారమే:**

తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దామోదర్ లొంగిపోతున్నట్లు ఇటీవల దినపత్రికలు, సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని మావోయిస్టు పార్టీ ఖండించింది. దామోదర్ లొంగిపోయేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు మీడియా చేసిన ఈ ప్రకటనలలో ఎలాంటి వాస్తవం లేదని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. పోలీసులే కావాలని ఉద్దేశ పూర్వకంగా ఈ దుష్ప్రచారం చేస్తున్నారని గతంలో కూడా అనేక సార్లు దామోదర్ ఎన్ కౌంటర్ లలో చనిపోయినట్లు, లొంగిపోయినట్లు ప్రచారం చేశారని పేర్కొన్నారు. విప్లవ ప్రజలను గందరగోళ పరచడానికి మానసిక యుద్ధంలో భాంగగానే దుష్ప్రచారం కొనసాగుతోందని లేఖలో మావోయిస్టు పార్టీ విమర్శించింది.

## బీబీకా ఆలంలో మంత్రులు ప్రత్యేక ప్రార్ధనలు

హైదరాబాద్, జులై 05 (తీన్మార్ న్యూస్): మొహర్రం సందర్భంగా హైదరాబాద్‌లోని డబీర్ పురాలోని బీబీకా ఆలంను శనివారం మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా బీబీకా ఆలంలో మంత్రులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీలు అమీర్ అలీఖాన్, ఎఫండీ, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్ల హుస్సేనీ ఇతర మైనార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు అంతా మొహర్రం సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. వందల సంవత్సరాల ఆనవాయితీగా వస్తున్న ఊరేగింపు కోసం ఏనుగును ఇప్పటికే తీసుకురావడం జరిగింది. కాగా, మొహర్రం పర్వదినం పురస్కరించుకొని గ్రామాల్లో పీర్ల పండుగ సంబురాలు కొనసాగుతున్నాయి. కుల మతాలకు అతీతంగా గ్రామాల్లో పీర్ల పండుగను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.



# రైతులకు AI టెక్నాలజీతో ఆధునిక వ్యవసాయం



హైదరాబాద్, జులై 05 (తీన్మార్ న్యూస్): రైతులకు అందుబాటులో ఏఐ టెక్నాలజీ తీసుకొని రావాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలోనే కృషివాస్ సంస్థ ప్రతినిధులతో పలు దఫాలుగా నిర్వహించిన సమావేశాల్లో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సంస్థ వారికి యాప్‌లో చేయాల్సిన మార్పుల గురించి, సలహాలు సూచనలు ఇచ్చి, ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా తమ యాప్‌లో మార్పులు చేసుకొని, ఫీల్డ్‌లో పర్యవేక్షించిన అనంతరం, శనివారం సచివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో కృషివాస్ సంస్థ ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆ సంస్థ తయారుచేసిన ఏఐ టెక్నాలజీతో శాటిలైట్ ఇమెజింగ్ ద్వారా ముందస్తుగానే పంటలకు వచ్చే చీడ పురుగులు, రసం పీల్చే పురుగులను గుర్తించి, వాటిని మొదట్లోనే నిరోధించే విధంగా టెక్నాలజీ గురించి మంత్రికి వివరించారు. అంతే కాకుండా పంట బయటకు కనిపించే వాటినే కాకుండా పంట అంతర్గతంగా ఉన్న రోగాన్ని కూడా గుర్తించి దానికి నివారణ చర్యలు కూడా సిఫార్సు చేస్తుందని తెలిపారు. పొలంలో ఎక్కడ ఏ ప్రాంతంలో ఏ మొక్కకు తెగులు సోకిందో ముందుగానే గుర్తించి, దానికి పిచికారి చేయాల్సిన మందును కూడా మనకు ఏఐ చెబుతోందన్నారు. దీంతో సంబంధిత రైతు ఆ పంటకు పిచికారి చేసి పంటలను సరైన సమయానికి సంరక్షించుకోవచ్చని వెల్లడించారు. అసలు పొలం దగ్గరకే పోకుండా ఈ యాప్ ద్వారా పంట స్థితిగతులను తెలుసుకోవచ్చని మంత్రికి చెప్పారు. రైతు పంట ఎంత వేశారు, ఎన్ని ఎకరాల్లో వేశారు. అన్న డేటా కూడా రియల్ టైమ్‌లో వ్యవసాయ అధికారులకు లభిస్తుందన్నారు. తక్కువ కూలీ ఖర్చుతో, అధిక దిగుబడి పొందే అవకాశం కలుగుతుందన్నారు. అలాగే ఈ ఏఐ యాప్ ద్వారా మరిన్ని ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. ముందస్తు సమాచారం, సమస్యను గుర్తించడం, సమస్య చోటులోనే స్ప్రే చేయడం, వాతావరణ హెచ్చరికలు, నేల, ఆకు తేమ సమాచారం, ఆయిల్ పామ్‌లో ప్రతి చెట్టుకు రియల్ టైమ్ సమాచారం ఇస్తుందన్నారు. ఈ యాప్ ద్వారా 60 కు పైగా పంటలను (పత్తి, మొక్క జొన్న, వరి, మిరప, కూరగాయలు, ఆయిల్ పామ్, ఇంకా ఎన్నో రకమైన పంటలు) పరీక్షించించే విధంగా అవకాశం ఉంది. ఈ యాప్ ప్రస్తుతం ఆండ్రాయిడ్, కృషి వికాస్ వెబ్ సైట్‌లో అందుబాటులో ఉందని సంస్థ ప్రతినిధు లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇలాంటి యాప్‌ల వినియోగించడం వలన రైతుల విలువైన సమయం ఆదా అవడంతో పాటు, రైతులు తమ పంటలకు ఖచ్చితమైన నివారణ చర్యలు తీసుకునే వీలుకలుగుతుందని అభిప్రాయ పడ్డారు. రైతులందరు ఈ టెక్నాలజీని వినియోగించుకోవాలని కోరారు.

## మహిళలను మహారాణులుగా గౌరవించుకోవాలి

మొదటి పేజీ తరువాయి

భాగంగా మహిళా సంఘాలకు ఆర్టీసీ నుంచి రావాల్సిన అద్దె చెక్కులను అందజేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళలను మహారాణులుగా గౌరవించుకోవాలని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ కేబినెట్ మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు పోతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మహిళా సంఘాలు లాభాలు ఆర్జించి వారి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకొని బాగా ఎదగాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలను ప్రోత్సహిస్తుందని వివరించారు. రాష్ట్ర విభజన అనంతరం పదేళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ నేతలు వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాలకు ప్రోత్సాహకాలను గాలికి వదిలేసారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి వడ్డీ లేని రుణాలను ప్రారంభించి మహిళా సంఘాలను ప్రోత్సహించి వారితో ప్రత్యేకంగా వ్యాపారాలు చేయిస్తుందని తెలిపారు.

హైదరాబాద్ నగరం నడిబొడ్డున లక్షలాదిమందితో సభ నిర్వహించి ఇప్పటికే రెండుసార్లు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేశామని గుర్తుచేశారు. మరోసారి వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఉత్సవంలా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. వడ్డీ లేని రుణాల ద్వారా లభించిన పెట్టుబడులను ఎలా సద్వినియోగం చేసుకోవాలి, ఏ ఏ వ్యాపారాలు చేయాలి అనే అంశంపై ఈనెల ఏడు నుంచి తొమ్మిది వరకు జిల్లా, మండల, గ్రామశాఖ స్థాయిలో మహిళా సంఘాలు సమావేశమై చర్చించుకోవాలని వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం అందిస్తున్న విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని డిప్యూటీ సీఎం మహిళా సంఘాలకు సూచించారు. మహిళా సంఘాల ద్వారా బస్సులు కొనుగోలు చేయించి ఆ బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇప్పించాం, మొదటి దశలో కోటి రూపాయల అద్దెను ఈరోజు మహిళా సంఘాలకు ఆర్టీసీ ద్వారా అందజేయడం ఒక గొప్ప శుభ పరిణామం అని డిప్యూటీ సీఎం హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఆర్టీసీ నుంచి పెద్ద ఎత్తున రాబడులు మహిళా సంఘాలకు అందుతాయని, త్వరలోనే వాటిని ప్రకటిస్తామని తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న ఆలోచనతో విద్యుత్‌శాఖ మహిళా సంఘాలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందాలు చేసుకున్న విషయాన్ని డిప్యూటీ సీఎం వివరించారు. మహిళా సంఘాల ద్వారా 1,000 మెగావాట్లకు తగ్గకుండా విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ఒప్పందాలు జరిగాయని తెలిపారు. రాష్ట్రంలో అవకాశం ఉన్న ప్రతి దగ్గర క్యాంటీన్లు, పాఠశాలల మరమ్మత్తులు, విద్యార్థుల స్కూల్ డ్రెస్సులు కుట్టడం వంటి పనులను మహిళా సంఘాలకు ఇచ్చి వారిని ఆర్థికంగా ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మహిళా సంఘాలు తీసుకున్న వడ్డీలేని రుణాలు ఎక్కడ పెట్టుబడి పెట్టాలి, ఎలాంటి వ్యాపారాలు చేయించాలి, మహిళా సంఘాలు ఉత్పత్తి చేసిన వస్తువులను తిరిగి ప్రభుత్వమే కొనుగోలు చేసే ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు అందులో భాగంగా మొదటి సంవత్సరం 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించాం, ప్రతి ఏటా 20 వేల కోట్లకు తగ్గకుండా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈనెల 10 నుంచి 16వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో ప్రజలందరి సమక్షంలో వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కుల పంపిణీ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడుతున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. కేవలం వడ్డీ లేని రుణాలే కాదు బ్యాంకు లింకేజ్, లోన్ బీమా, ప్రమాద బీమా వంటి సౌకర్యాలు స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం మనందరిదీ సమాజంలో కుటుంబ వ్యవస్థ ప్రధానమైనది ఆ వ్యవస్థను నడిపేది మహిళ వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తే రాష్ట్రం, ప్రజలు తలెత్తుకుని జీవించే పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడుతుందని తెలిపారు.

## ఏడాది చివరికల్లా స్పెషాలిటీ హాస్పిటళ్లను ప్రారంభించాలి

మొదటి పేజీ తరువాయి

సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ఆరోగ్యశాఖ సెక్రటరీతో పాటు, ఆ శాఖ ఇతర ఉన్నతాధికారులు, ఆర్ అండ్ బీ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ ఏడాది చివరికల్లా హాస్పిటళ్లను ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించిన నేపథ్యంలో, పనుల పురోగతిపై మంత్రి సమీక్షించారు. హాస్పిటళ్ల సివిల్ వర్క్స్, ఎక్విప్‌మెంట్, డాక్టర్లు, సిబ్బంది నియామకం తదితర అంశాలపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు.

**డెడ్ లైన్ పెట్టుకుని పని చేయాలి: మంత్రి**

ఒక టైమ్‌లైన్ పెట్టుకుని అందరూ సమన్వయంతో పని చేయాలని, నిర్ణీత సమయంలో అన్ని పనులూ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. హాస్పిటళ్లు ప్రారంభించిన రోజు నుండే వైద్య సేవలు అందుబాటులోకి రావాలని అధికారులను ఆదేశించారు. ఈ నాలుగు హాస్పిటళ్ల కోసం అధునాతన ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయాలని సూచించారు. ఎక్విప్‌మెంట్ కొనుగోలులో సంబంధిత డాక్టర్లు, టెక్నికల్ ఎక్స్‌పర్టుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.







# అదరగొట్టిన టీమిండియా స్టార్ బౌలర్ సిరాజ్

### సిరాజ్‌ను ప్రశంసించిన హైదరాబాద్ సీపీ ఆనంద్

హైదరాబాద్, జులై 05 (తీన్మార్ న్యూస్): ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతోన్న రెండో టెస్టులో టీమిండియా స్టార్ బౌలర్ సిరాజ్ అదరగొట్టారు. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా ఆరు వికెట్లు పడగొట్టారు. బూమ్రా లేకపోవడంతో ఆ బాధ్యతను తన మీద వేసుకొని జట్టును ఆదుకున్న సిరాజ్‌ను అంతా ప్రశంసిస్తున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ కూడా సిరాజ్‌ను ప్రశంసించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పెట్టారు. 'తెలంగాణ పోలీస్, డీఎస్పీ సిరాజ్ ప్రదర్శన చాలా ఆకట్టుకున్నది. ఇక ముందు కూడా ఇలాగే జట్టుకు మరిన్ని విజయాలు అందించడంలో కీలక పాత్ర పోషించాలి. శుభాకాంక్షలు' అని ఎక్స్ వేదికగా సీవీ ఆనంద్ పేర్కొన్నారు. రెండో టెస్టులో మూడో రోజు ఆట ముగిసింది. ఓవర్‌నైట్ స్కోర్ 77/3తో బ్యాటింగ్ కొనసాగించిన ఇంగ్లాండ్ 407 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ జట్టులో వికెట్ కీపర్ జేమీ స్మిత్ (184), హ్యారీ బ్రూక్ (158) శతకాలతో చెలరేగారు. భారత బౌలర్లలో సిరాజ్(6/70), ఆకాశ్ దీప్ (4/88) అదరగొట్టారు. వీరిదెబ్బకు ఇంగ్లాండ్ బ్యాటర్లలో ఆరుగురు డకౌట్ అయ్యారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ ఆట ముగిసే సమయానికి ఒక వికెట్ నష్టపోయి 64 పరుగులు చేసింది. క్రీజులో కేఎల్ రాహుల్ (28లి), కరుణ్ నాయర్ (7) ఉన్నారు. యశస్వి జైస్వాల్ (28) పరుగులు చేశాడు. 51 పరుగుల వద్ద జోష్ టంగ్ బౌలింగ్‌లో జైస్వాల్ ఎల్బీగా వెనుదిరిగాడు. ప్రస్తుతం భారత్ 244 పరుగుల ఆధిక్యంలో ఉంది.

## ఉద్యోగుల పని వేళలలో సవరణ

మొదటి పేజీ తరువాయి



భాగంగా వేళలు సవరిస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. తాజా మార్పుల ప్రకారం రోజుకు 10 గంటల వరకు పని చేసేందుకు అనుమతి ఇచ్చింది. వారంలో పని వేళలు 48 గంటలు మించరాదని ఒక వేళ పరిమితి దాటితే ఓటీ వేతనం చెల్లించాలని ఈ మేరకు తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. రోజులో 6 గంటల్లో కనీసం అరగంట విశ్రాంతి ఇవ్వాలని విశ్రాంతితో కలిపి 12 గంటల కంటే ఎక్కువ పని చేయించరాదని స్పష్టం చేసింది. కాగా అంధ్రప్రదేశ్ సైతం ఇటీవలే వ్యాపారాన్ని సులభతరం చేయడం మరియు పెట్టుబడిదారులను ఆకర్షించడంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం రోజుకు గరిష్ట పని గంటలను తొమ్మిది నుండి 10కి పెంచాలని నిర్ణయించింది. అయితే ఈ నిర్ణయాన్ని ఏపీ సీపీఐ పార్టీ వ్యతిరేకించింది.

## చిన్నారులపై లైంగిక హింస కేసుల్లో కఠినంగా శిక్షిస్తాం

మొదటి పేజీ తరువాయి

అందరూ ఖండించాలని అన్నారు. శనివారం నుంచి రెండు రోజుల పాటు హైదరాబాద్ లోని డా.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో 'లైంగిక దాడులు బాధిత చిన్నారుల రక్షణ, భద్రత' అంశంపై తెలంగాణ భరోసా ఆధ్వర్యంలో జరగనున్న సదస్సుకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు జడ్జిలు, రాష్ట్ర డీజీపీ జితేందర్ రెడ్డి, పోలీసు ఉన్నతాధికారులు తదిరులు పాల్గొన్న ఈ సదస్సులో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారులు, మహిళల భద్రతకు మా ప్రభుత్వం అధిక ప్రధాన్యత ఇస్తోందని చెప్పారు. లైంగిక హింస నుంచి చిన్నారులు, మహిళలను రక్షించేందుకు ఎంత దూరమైనా వెళ్తామన్నారు. రాష్ట్రంలో 29 భరోసా సెంటర్లు ఉన్నాయని ఈ సెంటర్ల ద్వారా ఫ్రెండ్లీ వాతావరణంలో బాధితులకు పోలీస్, న్యాయ, వైద్య, కౌన్సిలింగ్ సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ భరోసా సెంటర్ ఆధ్వర్యంలో చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, సోషల్ మీడియా అబ్యూజ్ ను కంట్రోల్ చేయాలని సూచించారు.

## మేడారం జాతర పూజారుల సూచనలతో అభివృద్ధి చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి

జీవిత గాథలను ప్రతిబింబించేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మేడారం మాస్టర్ ప్లాన్‌లోని ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో ఆదివాసీల సంప్రదాయాలు ఉట్టిపడేలా ఉండాలని చెప్పారు. పూజారుల ఆమోదం మేరకు సమ్మక్క సారలమ్మ గద్దెలు, ఎంట్రన్స్, క్యూలైన్ల డిజైన్ ఉండాలని సూచించారు. గిరిజన సంక్షేమ సాంస్కృతిక శాఖ పరిశోధన గ్రంథాల ఆధారంగా డిజైన్ చేయాలన్నారు. వచ్చే మేడారం జాతర వరకు మేడారం మాస్టర్ ప్లాన్ లోని ఫస్ట్ ఫేస్ పూర్తి చేస్తామని చెప్పారు. ఇదిలా ఉంటే మాస్టర్ ప్లాన్‌కు ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిధులు విడుదల చేసిన సంగతి తెలిసిందే.

## జులై 7న విడుదలకానున్న టీజీ ఐసెట్ ఫలితాలు

### ఐసెట్ కన్వీనర్, రిజిస్ట్రార్ ఆచార్య రవి వెల్లడి

తెలంగాణ బ్యూరో, జులై 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (TGICET 2025) ఫలితాలను జులై 7న విడుదల చేయనున్నట్టు అధికారులు ప్రకటించారు. ఐసెట్ కన్వీనర్, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య రవి ఈ విషయాన్ని రాష్ట్ర ఉన్నత విద్యామండలికి తెలియజేశారు. జులై 7న మధ్యాహ్నం 3.30 గంటలకు ఉన్నత విద్యామండలి కార్యాలయంలో అధికారికంగా ఫలితాలను ప్రకటించనున్నారు. TGICET 2025 పరీక్షలు జూన్ 8, 9 తేదీలలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో నిర్వహించబడ్డాయి. ఈ పరీక్షల ద్వారా రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీలకు చెందిన బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, కంప్యూటర్ అప్లికేషన్స్ కోర్సుల్లో ప్రవేశానికి అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. ఫలితాల విడుదల తరువాత, కౌన్సిలింగ్ ప్రక్రియకు సంబంధించిన తేదీలు, మార్గదర్శకాలు త్వరలోనే అధికారిక వెబ్‌సైట్ ద్వారా ప్రకటించనున్నారు.

## టెట్ ప్రాథమిక కీలు విడుదల

మొదటి పేజీ తరువాయి

అభ్యంతరాలు తెలిపేందుకు విద్యార్థులకు అవకాశం కల్పించారు. జూన్ 18 నుండి 30 వరకు తొమ్మిది రోజుల పాటు 16 సెషన్లలో టెట్ పరీక్షలు జరిగాయి. పేపర్ 1కు 63,261 మంది అప్లై చేసుకోగా 47,224 మంది హాజరయ్యారు. కాగా పేపర్ 2కు 53,706 మంది ధరఖాస్తు చేసుకోగా 41,706 మంది హాజరయ్యారు. ఇక టెట్ ప్రైమరీ కీ డౌన్‌లోడ్ చేసుకోవాలి అనుకునేవారు https://tgtet.aptonline.in/tgtet వెబ్ సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు





**అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యం**

**దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాం**

**రేగొండ, చిట్యాల, భూపాలపల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి**

**మొక్కలను నాటి, నీరు పోసిన ఎమ్మెల్యే**

భూపాలపల్లి జిల్లా, జూలై 05 (తీన్మార్ న్యూస్): సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండలోని రైతు వేదిక, చిట్యాలలోని ఎమ్మెల్యే మినీ క్యాంప్ కార్యాలయం, భూపాలపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల్లో రేగొండ, కొత్తపల్లిగోరి, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి, గణపురం, భూపాలపల్లి మండలాల్లోని వివిధ గ్రామాలతో పాటు భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డుల్లోని మొత్తం 191 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రూ.61,10,500/- విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయా సభల్లో ఎమ్మెల్యే కార్యక్రమాన్నుద్దేశించి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. మానవతా దృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుందన్నారు. బాధితులకు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను తప్పక సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, మండల కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, ప్రజలు ఉన్నారు. అంతేకాక రేగొండ పీఏసీఎస్ కార్యాలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే జీఎస్సార్ మొక్కలను నాటారు. భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. శనివారం నియోజకవర్గ పర్యటనలో భాగంగా రేగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కార్యాలయ ఆవరణలో చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని, మొక్కను నాటి, నీరు పోశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విరివిరిగా మొక్కలు నాటడం వల్ల స్వచ్ఛమైన ఆక్సిజన్ అందుతుందన్నారు. అంతే కాకుండా, విరివిగా వర్షాలు పడి పంటలు కూడా పుష్కలంగా పండుతాయన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణ కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. చిట్యాల మండల కేంద్రంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం అనంతరం మండల కేంద్రంలోని నవాబుపేట రోడ్డులో ఉన్న డీసీసీబీ బ్యాంకు ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలను నాటారు. అనంతరం నీరు పోశారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ తమ వంతుగా మొక్కలను ఎమ్మెల్యే కోరారు. అనంతరం బ్యాంకు మేనేజర్, ఇతర సిబ్బంది ఎమ్మెల్యేకు మేనేజర్ ఛాంబర్ లో శాలువా కప్పి సన్మానం చేశారు.

## ఉపముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా, జూలై 05 (తీన్మార్ న్యూస్): శనివారం కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ డివిజనల్ అధికారులతో కలిసి ఉప ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటనపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ, మంగళవారం రోజు మహబూబాబాద్ మండలం సోమ్లతండా, కేసముద్రం మండలాలలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు వస్తున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అందుకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లను నిర్వహించాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం పక్కాగా కార్యక్రమ ఏర్పాట్లు చేయాలని, అతిథులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారికేడ్లు నిర్మించాలని, సభా ప్రాంగణంలో త్రాగునీరు సౌకర్యం, వైద్య శిబిరాలు, ఏర్పాటుచేసి, సానిటేషన్ చేయాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా, పార్కింగ్ ఏర్పాట్లపై చర్యలు తీసుకోవాలని, సంబంధిత విభాగాలు జిల్లా యంత్రాంగం సమన్వయంతో కలిసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉప ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, తొర్రూరు, మహబూబాబాద్, రెవిన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఈఈ లు విద్యాసాగర్, భీమ్లా నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, డిపిఓ హరిప్రసాద్, అన్ని విభాగాల జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సూపరింటెండెంట్ మదన్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే "గోరికొత్తపల్లిలో" మొహరం జాతర





గోరికొత్తపల్లి, జూలై 05 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో జరిగే మొహరం జాతరకు వివిధ గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారు. నెలవంక చూసిన వెంటనే 9 రోజులు ఈ యొక్క మొహరం జాతరను అంటే పీరమ్మలను మందిరములో కులమతాలకతీతంగా కొలుచుకుంటారు. ఈ యొక్క మందిరం విశిష్టత ఏమిటంటే ఎన్నో సంవత్సరాల నుండి మందిరం ముందున్న అగ్నిగుండం తెలిసిన యెడల నిప్పు ప్రత్యక్షమవుతుంది. ప్రతి సంవత్సరం ఆ నిప్పు తోటి జాతర ప్రారంభమవుతుంది. గ్రామాలలో మొహరం జాతర అంటే పిరమ్మల సత్యం అని ప్రజల నమ్మకం, జాతర చివరి రోజు అగ్నిగుండంలో ప్రతి ఒక్క మనిషి ఒక కర్రను తీసుకువెళ్లి ఆ అగ్నిగుండంలో వేయడం జరుగుతుంది. అలాగే చివరి రోజు అయిన అగ్నిగుండంలో మట్టి కుండలో పాలు పొంగించడం ఆనవాయితీ, అలాగే మహిళలు తడి బట్టలతో పిరమ్మ ల దగ్గర వరాలు పట్టడం ప్రత్యేకం. ఈ జాతరకు చుట్టుపక్కల మండలాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల ద్వారా మెరుగైన సేవలు అందాలి

**జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్**



మహబూబాబాద్ జిల్లా, జూలై 05 (తీన్మార్ న్యూస్): శనివారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో, జిల్లాలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్( సబ్ సెంటర్లు)ల ఆరోగ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ అన్ని సబ్ సెంటర్లో ఉన్న, రిజిస్టర్ లను తనిఖీ చేస్తూ ముఖ్యంగా, జన ఆరోగ్య సమితి రిజిస్టర్, ఓపి రిజిస్టర్, ఫార్మసీ రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్, ల్యాబ్ వివరాలు, విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ డే, విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ శానిటేషన్ కమిటీ, రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అనంతరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల ద్వారా గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలాగా కృషి చేయాలని అన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు గ్రామీణ ప్రజలకు ప్రాథమికంగా అవసరమైన అన్ని వైద్య సేవలను సమర్థవంతంగా అందిస్తున్నాయని, ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ అనేది ప్రజలకు సులభంగా వైద్య సేవలు అందించే కేంద్రంగా ఉండాలన్నారు. ప్రజల ఆరోగ్య అవసరాలను ముందుగానే గుర్తించి, త్వరితగతిన స్పందించడమే మన లక్ష్యమని అందుకే ఓపి రిజిస్టర్ నుండి ల్యాబ్ పరీక్షల వరకు ప్రతి అంశంలో పారదర్శకత ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. మానవ వనరుల వినియోగం, స్టాక్ నిర్వహణ, సేవల నాణ్యతను మెరుగుపరచడానికి కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల ద్వారా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని, ఔషధాలు మరియు ల్యాబ్ పరీక్షలు సులభంగా లభిస్తున్నాయని ఆరోగ్య అవగాహన పెరుగుతుందని, రెఫరల్ వ్యవస్థ మరింత పటిష్టంగా మారుతుందని, ప్రజల ఆరోగ్యానికి బలమైన పునాదులు వేయడమే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల లక్ష్యమని జిల్లా వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, డిపిఎం నీలోహన, ఏవో వసంత, డీడియం సోమిత్, రాజ్ కుమార్, క్వాలిటీ మేనేజర్ సురేష్, అరుణ్, ఆరోగ్య కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

**బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ వర్మ**



గోవిందరావుపేట, జూలై 05 (తీన్మార్ న్యూస్): గోవిందరావుపేట మండలం, చల్వాయి గ్రామానికి చెందిన చుక్క రమేష్ ది ప్రభుత్వ హత్యేనని అన్నారు. చల్వాయి సమాచారం గ్రూప్ లో గత 2 నెలల నుండి ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు రాలేదని అడుగగా కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఫోన్ చేసి భయపెట్టడం,వేధించడం ద్వారానే మనస్తాపంతో మరణించాడు. ఉదయాన్నే అతడు చనిపోయిన సమాచారాన్ని పోలీస్ లు తెలుసుకొని ఎంక్వైరీ చేయగా కాంగ్రెస్ బడా నాయకులు అధికార దాహం లో ఉండి సామాన్య ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. అలాగే అప్రకటిత ఎమర్జెన్సీ ప్రకటించడం విడ్డూరం అని అన్నారు. కాంగ్రెస్ తో పాటు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కూడా రమేష్ చావుకు కారణం అని రాజశేఖర్ వర్మ అన్నారు. ఇన్ని రోజు మాట్లాడని పార్టీలు రమేష్ మరణించాక వారి రాజకీయ లబ్ధికోసం మాట్లాడుతున్నారని అన్నారు. వారికి బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు నిజంగా ప్రజలపై ప్రేమ ఉంటే అర్హులకు ఇండ్లు రాలేదని ఎందుకు ఉద్యమాలు చేయలేదో సమాధానము చెప్పాలని అన్నారు. అప్పుడే పేదల గురించి మాట్లాడితే ఈ రోజు రమేష్ చనిపోకపోయేవాడు కాదు అని వాటికి బీఆర్ఎస్, బీజేపీ కూడా కారణమే అని రాజశేఖర్ వర్మ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇస్తుంది. చనిపోయిన రమేష్ కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందచేసి ఆ యొక్క కుటుంబానికి పక్కా ఇల్లు కట్టించి న్యాయం చేయాలని కోరారు. లేని యెడల మీరు 7వ తారికున చేసే కార్యక్రమాన్ని అడ్డుకొని తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. అసలైన నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని అన్నారు.. ఈ కార్యక్రమం లో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జి మైస సతీశ్,జిల్లా ఉపాధ్యక్షులు యాసం సిద్దార్థపూలే, జిల్లా కార్యదర్శి కలువల నరేష్, పుల్యాల కృష్ణ, బహుజన కళాకారుడు పోరిక శ్యామలా నాయక్, జిల్లా నాయకులు సమ్మయ్య, అర్జున్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష

హనుమకొండ జిల్లా, జూలై 05 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై విద్య శాఖ, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేజీబీవీ, ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి, రెండో దశలో చేపట్టిన అభివృద్ధి పనులు, వాటి పురోగతి గురించిన వివరాలను డీఈవో వాసంతి, ఇంజనీరింగ్ అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలోని తొమ్మిది కేజీబీవీ పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులను చేయడంపై వారం రోజుల్లోతెలియజేయాలన్నారు. విద్యార్థులకు అవసరమైన వివిధ సదుపాయాలను పాఠశాలలకు కేటాయించేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ, కళాశాలలు, గురుకులాలు, అంగన్వాడీ కేంద్రాలలో తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, తదితర అభివృద్ధి పనులను పూర్తిచేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు టెండర్లు పిలవాలన్నారు. ఈ సమావేశంలో ఈఈ నరేందర్ రెడ్డి, డిఈ రవీందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

**బిఆర్ఎస్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఎస్పీకి పిర్యాదు**



ములుగు, జూలై 05 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాగుల అశోక్ మీద చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ ములుగు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్ మరియు యూత్ నాయకులు ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ కి పిర్యాదు అందజేశారు. గత కొన్ని నెలలుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అశోక్ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా పార్టీ మీటింగ్లలో అలాగే సోషల్ మీడియా గ్రూపుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేస్తున్నారని ఆధారాలతో సహా ఈరోజు బిఆర్ఎస్ ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు కోకిల మహేష్ ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ కి యువత నాయకులతో కలిసి వినతి పిర్యాదు అందజేశారు. పైడాకుల అశోక్ చర్యల వల్ల, రెచ్చగొట్టే మాటల వల్ల ములుగు జిల్లాలో శాంతి భద్రతల సమస్య తలెత్తే విధంగా ఉందని కాబట్టి అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని శాంతిభద్రతలను కాపాడాలని ఎస్పీకి తెలిపారు. ఈ మధ్య జరుగుతున్న వరుస సంఘటనలను కుమ్మరి నాగేశ్వరరావు మరణ విషయాన్ని అలాగే ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ శ్రీకాంత్ రెడ్డిపై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని కొద్ది రోజుల క్రితం చలవారి గ్రామంలో చల్లా రమేష్ మృతికి గల కారణాలను ఎస్పీకి దృష్టికి కోకిల మహేష్ తీసుకెళ్లారు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తం తరిమికొడతాం అంతు చూస్తాం ఇలాంటి పదాలు వాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నాయకులను రెచ్చగొట్టే విధంగా ప్రకటనలు చేస్తున్నారని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ఖచ్చితంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారు ఎవరైనా కూడా అదుపు చేస్తామని అవసరమైతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపినట్లు కోగిల మహేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా యూత్ నాయకులు బొమ్మినేని సురేష్ రెడ్డి చిగురు దేవేందర్ పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలు, జిల్లా అధికారిక వాట్స్ అప్ చానల్‌ను సబ్స్క్రైబ్ చేసుకోవాలి

**వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, జూలై 05 (తీన్మార్ న్యూస్): రానున్న రోజులలో గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని, జిల్లా ప్రజలు, జిల్లా అధికారిక వాట్స్ అప్ చానల్ ను సబ్స్క్రైబ్ చేసుకొని సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ నెంబర్. 18004257109 ల్యాండ్ లైన్ నెంబర్ లకు సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయమైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాకాలంలో ఎమర్జెన్సీ బృందాలను అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. అత్యవసర సేవలకు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనలు మేరకు రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ సమయంలో వర్షం వస్తుందో తెలీదు కాబట్టి ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పొంగి పొర్లే నది నాలాలు దాటకుండా గ్రామాలలో టాం టాం ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పొంగిపొర్లే వాగులు, రహదారుల్లో ప్రజలు రవాణా చేయకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేయాలని సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ప్రజలు అత్యవసర సేవలకు తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ కార్యదర్శులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వరద ఉధృతి ఎక్కువ ఐతే వెంటనే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రజలు సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# అవయవ దానంపై ప్రజల్లో అవగాహన పెరగాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా, జూలై 05 (తీన్మార్ న్యూస్): అవయవ దానంపై ప్రజల్లో అవగాహన పెరగాలని మరొక వ్యక్తికి పునర్జన్మను ఇవ్వడానికి జీవన్ దాన్ మహాదానమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ శాఖ, టీ 9 ఛానల్ సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ పట్టణంలోని అబ్బున్స్ ఫంక్షన్ హాల్ లో నేత్ర అవయవ శరీర దానం పై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ముఖ్య అతిథిగా పాల్గొని, అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ అవయవ దానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. సమాజానికి మంచి చేయాలనే ఆలోచన కలగాలని, అవయవ దానంతో మరికొందరి జీవితాలలో వెలుగు నింపవచ్చునని, దీనిపై ప్రజల్లో ఇంకా అవగాహన కలగాలని చెప్పారు. అవయవదానం చేసిన వారు మహాత్ములని, చిరంజీవులుగా మిగిలిపోతారని సూచించారు. ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేసిన నేపథ్యంలో వైద్య విద్యార్థులు మానవ శరీరం పై ఫిజియాలజీ, అనటమి పరీక్షలు ఆచారాత్మకంగా చేయుటకు మానవ మృత దేహాల అవసరం ఎంతో ఉందని, మానవ మృత దేహాలు దానం చేయడం వల్ల వీటిని వినియోగించి మంచి వైద్యులను తయారు చేయ వచ్చునని కలెక్టర్ తెలిపారు. మనిషి చనిపోతే ఇక తిరిగిరారు, ఇక లేరు అనుకుంటారని, కానీ ఒక బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుండి 8 మందికి కొత్త జీవితాన్ని ఇస్తుందన్నారు. వేల మంది రోగులు తమకు అవసరమైన అవయవాలు సరైన సమయంలో లభించకపోవడంతో మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి రక్తదానం చేసే విధంగానే ప్రతి ఒక్కరూ అవయవనానికి సైతం ముందుకు రావాలని కోరారు. జీతే జీతే రక్తదానం జాతే జాతే నేత్రదాన్, దేహ్ దాన్ చేయాలన్నారు. రోగిని బ్రతికించే వాళ్ళు డాక్టర్లు దేవతలైతే అవయవ దానం చేసిన వారు దైవదూతలన్నారు. అవయవ దానం పై అవగాహన కార్యక్రమాలను ఉధృతం చేయాలని కలెక్టర్ కోరారు. దాతలకు అవగాహన కల్పిస్తున్న వాలంటీర్లు, నిర్వాహకులు, అధికారులు వైద్య సిబ్బందికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్లు, మాట్లాడుతూ అవయవ దానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. తాము కూడా వైద్య విద్యార్థులుగా విద్యానభ్యసించిన సమయంలో మానవ మృతదేహాలపై ప్రాక్టికల్ గా పరీక్షలు నిర్వహించడం వల్ల ఈరోజు సమాజంలో రోగులకు పరిపూర్ణంగా శస్త్ర చికిత్సలు చేయగలుగుతున్నామన్నారు. నేటి వైద్య విద్యార్థులకు కూడా ప్రాక్టికల్ గా శస్త్ర చికిత్సలు నేర్పడానికి మానవ పార్థివ దేహాలు ఎంతో అవసరమని అన్నారు. అవయవ దానం చేయుటకు అంగీకరించడం, బ్రెయిన్డెడ్ అయిన వారి శరీరాలను ముందుకు వచ్చి మెడికల్ కాలేజీలకు ఇవ్వడం మంచి పరిణామం అని, దీని ద్వారా గొప్ప డాక్టర్లను తీర్చిదిద్దడం తో పాటు దైవం కూడా అనుగ్రహిస్తుందని తెలిపారు ఈ సందర్భంగా అవయవ దానం చేయుటకు అంగీకరించిన వారికి శాలువాలతో కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు కేఎంసీ, ఎంజీఎం నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ లు డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి డాక్టర్ చిలుక మురళి డాక్టర్ మోహన్ దాస్, డాక్టర్ కూరపాటి రమేష్, ప్రభుత్వ సూపర్డెంట్ డాక్టర్ భరత్ కుమార్, మైదం రాజు తహసీల్దార్ ఇక్బాల్, నిర్వాహకులు, వాలంటీర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## శాసన సభ్యులు డా.భూక్య మురళి నాయక్




మహబూబాబాద్ జిల్లా, జూలై 05 (తీన్మార్ న్యూస్): శనివారం మహబూబాబాద్ మండలంలోని పర్వతగిరి గ్రామంలో జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ మరియు ఉద్యాన పంటల అవగాహన కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు డా. భూక్య మురళి నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్ సాగు చేసి ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందాలని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. మహబూబాబాద్ జిల్లాలో 8000 ఎకరాల పైగా పామాయిల్ సాగు అవుతుంది, 1350 ఎకరాలలో పామాయిల్ గెలలు దిగుబడి మొదలై ప్రతి రైతు ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందుతున్నారు. ఈ సంవత్సరానికి గాను 4500 ఎకరాల లక్ష్యంతో ఇప్పటి వరకు 663 ఎకరాలలో మొక్కలు నాటడానికి రైతులు అనుమతి పొందారన్నారు. జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జి.మరియన్న మాట్లాడుతూ ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలి. కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బానోత్ హరి, సి. హెచ్. సంపత్ రెడ్డి, బానోత్ సూర్యం, బానోత్ రాములు, బానోత్ వెంకన్న, భూక్య బాలకిషన్, బానోత్ పద్మ, భూక్య పద్మ, భూక్యా శివలాల్, భూక్యా శైలజ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. తిరుపతి రెడ్డి, ఉద్యాన అధికారి ఎ. జె. శాంతి ప్రియదర్శిని, తహసీల్దార్ రాజేశ్వర్ రావు, యం. పి. డి. ఓ. రఘుపతి రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు బాలాజీ, షాహీన్, టి. జి. ఆయిల్ ఫెడ్ క్షేత్ర సిబ్బంది శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలను అందించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా, జూలై 05 (తీన్మార్ న్యూస్): పరకాల సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషెంట్స్ కు మెరుగైన వైద్య సేవలు అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా పరకాల లోని సామాజిక ఆరోగ్య కేంద్రం (సి.హెచ్.సి)ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి కేసుల గుర్తింపు, ఓపీ సేవలు, చికిత్సకు అందుబాటులో ఉన్న మందులు, ఎక్స్ రే పనితీరును గురించి సీహెచ్సీ సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహాన్, వైద్యులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఓపి వివరాలు నమోదు చేసిన రికార్డుతో పాటు ఫార్మసీ ని తనిఖీ చేశారు. అదేవిధంగా గర్భిణులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని ఇతర విభాగాలను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల గురించి వైద్యులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానమిచ్చారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్క్రీనింగ్ ఎలా చేస్తున్నారని పరిశీలించినట్లు తెలిపారు. ఓపి పేషంట్ల నమోదు, ఆరోగ్య కేంద్రం నిర్వహణ, మందులకు సంబంధించిన రికార్డులను పరిశీలించినట్లు చెప్పారు. ఆరోగ్య కేంద్రంలో చిన్నచిన్న లోపాలను సవరించుకోవాలని సూచించినట్లు పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు మెరుగ్గా ఉన్నాయని అన్నారు. వారం రోజుల్లో మరోసారి ఆరోగ్య కేంద్రం సందర్శనకు రానున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పరకాలలో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నూతన ఆసుపత్రి నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హిమబిందు, ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అహ్మద్, ఆర్ఎంఓ డాక్టర్ బాలకృష్ణ, డిఈ రాజశేఖర్, ఏఈ నాగరాజు, వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్




వరంగల్ జిల్లా, జులై 05 (తీన్మార్ న్యూస్): వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి శనివారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి,ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత, పారిశుధ్యం, పచ్చదనం విస్తృతంగా చేపట్టాలి

**ఫ్రై డే, డ్రై డే నిరంతరం నిర్వహణ ఉండాలి**

**సీజనల్ వ్యాధులు ప్రభల కుండా చర్యలు తీసుకోవాలి**

**త్రాగు నీటి పర్యవేక్షణ చేపట్టాలి**



జనగామ జిల్లా, జూలై 05 (తీన్మార్ న్యూస్): శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మంచినీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క హైదరాబాదు నుండి ఉన్నతాధికారులతో కలిసి జిల్లాలోని స్వచ్ఛదనం - పచ్చదనం పై చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. జనగామ జిల్లా నుండి డిపిఓ స్వరూప, డి ఆర్ డి ఓ వసంత, జిల్లా పరిషత్ సీఈవో మాధురీ షా లతో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభమైందని శానిటేషన్ పనులు విస్తృతంగా చేపట్టాలన్నారు. పిచ్చి మొక్కలు తొలగించాలని మురుగు కాలువలు శుభ్రపరచాలని దోమల ను పారద్రోలేందుకు ఫాగింగ్ చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ చికెన్ గున్యా మలేరియా వంటి జరాలు సోకకుండా సిబ్బంది అందుబాటులో ఉండాలని అధికారులు పర్యవేక్షణ చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకుంటూ అపరిశుభ్రత ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అదనపు కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలన్నారు. దోమ లార్వా పెరగకుండా ఉండేందుకు నీరు నిలవ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పిచ్చి మొక్కలు తొలగిస్తూ మురుగు కాలువలను శుభ్ర పరుస్తూ మురికి నీటి కాలువ లు, కుంటలలో ఆయిల్ బాల్స్ వేయించాలన్నారు. త్రాగునీటి సరఫరా పై ప్రతి నెల ఒకటవ తేదీ 11వ తేదీ 21వ తేదీలలో ట్యాంకులను క్లీనింగ్ చేయించి, క్లోరినేషన్ చేయించిన త్రాగు నీటిని సరఫరా చేస్తూ రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. జులై 10వ తేదీ లోగా నిర్దేశించిన ఫిట్టింగ్ లక్ష్యాలను సాధించాలన్నారు. అందుకు తగినట్లుగా వన మహోత్సవంలో మొక్కలు నాటేందుకు నర్సరీలో మొక్కలు సిద్ధం చేసి ఉంచుకోవాలన్నారు. ఇంటింటికి ఆరు మొక్కలు చొప్పున పంపిణీ చేపట్టేందుకు హోమ్ స్టీడ్ మొక్కలను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ డిప్యూటీ సీఈఓ సరిత, అదనపు డిఆర్డిఓ చంద్రశేఖర్, అటవీ శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల సేకరణతో సమకూర్తున్న ఆదాయం

జనగామ జిల్లా, జూలై 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా జనగామ పట్టణములోని అన్ని రకాల వ్యాపార, వాణిజ్య సముదాయాలను సర్వే నిర్వహించి పన్నుల వసూళ్లను చేపట్టినట్లు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తెలిపారు. 2024-25 సంవత్సరానికి గాను 1768 ట్రేడ్ లైసెన్స్‌లు ఉన్నాయన్నారు. వాటి డిమాండ్ రూ.28.13 లక్షలు కాగా ఉన్న ప్రతీ ఒక్క షాపును సర్వే చేసి, ట్రేడ్ లైసెన్స్‌లు జారీ చేయటం జరిగిందన్నారు. అంతేకాక 2025-26 స. ములో 2125 షాపుల అన్నింటికీ కొలతలు విధించి 150 షాపులకు రీ%-%మెజర్‌మెంట్స్ చేసి, ట్రేడ్ లైసెన్స్‌లు జారీ చేస్తూ కొత్తగా 357 లైసెన్స్‌లు జారీ చేయడం జరిగిందని వివరించారు. జనగామ పట్టణములో మొత్తం అసెస్‌మెంట్స్ 15,574 ఇందులో నివాస గృహాలు - 12,841 ఉన్నాయని, నివాసేతర గృహాలు-1088, మిక్స్‌డ్ గృహాలు -1645 లకు గాను రూ.567.64 లక్షల డిమాండ్ ఉందన్నారు. భువన్ సర్వేలో భాగంగా పట్టణములో 2730 గృహాలను రీ-అసెస్‌మెంట్ చేయగా, రూ.44.89 లక్షల డిమాండ్ పెంచడం జరిగినదని, క్రొత్తగా అసెస్‌మెంట్స్ చేయడం జరుగుచున్నదన్నారు. పట్టణములో శిథిలావస్థలో కూలిపోయిన (65) గృహాలను గుర్తించి (అట్టి వాటికి రూ.28.43 లక్షలు) లను ఆన్‌లైన్ నుండి తొలగించామన్నారు. భవన నిర్మాణానికి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ప్రజలను కోరారు.

# 4వ పటాలంలో కాల పరిమితి ముగిసిన వస్తువుల వేలం

మామునూరు, జూలై 05 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా మామునూరు 4వ పటాలం తెలంగాణ ప్రత్యేక పోలీస్ మామునూరు లైన్స్, వరంగల్ నందు కాల పరిమితి అయిన వివిధ రకాల వస్తువులు అనగా అల్యూమినియం వంట పాత్రలు, ప్లాస్టిక్ కుర్చీలు, ఇనుప సామాను, ఆట వస్తువులు, ట్రైనింగ్ పరికరాలు, ప్రింటర్స్, బ్యారక్ నందు ఉపయోగించిన వస్తువులు, మోటార్ వెహికల్స్ స్పేర్ పార్ట్స్, బ్యాటరీస్ మొదలగు వివిధ రకములైన వస్తువులు జూలై 07న ఉదయం 11 గంటలకు వేలం నిర్వహించబడునని అధికార ప్రకటన విడుదలయింది. ఆసక్తి గల అభ్యర్థులు, సంస్థలు ఇట్టి వేలం నందు పాల్గొనవచ్చు. ఇట్టి వేలం ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడును. వేలం నందు చివరగా పేర్కొన్న మొత్తమును సంబంధిత అధికారులకు నగదుగా చెల్లించి సంబంధిత వస్తువులను తీసుకొని వెళ్ళాల్సిందిగా ప్రకటనలో తెలియజేయడం జరిగింది.

# సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

హనుమకొండ జిల్లా, జూలై 05 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జూలై 07 సోమవారం రోజున నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో సోమవారం నిర్వహించే స్నాతకోత్సవానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరవుతున్న నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. వచ్చే సోమవారం యథావిధిగా జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

# ఈవీఎం గోదామును పరిశీలించిన కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి



జనగామ జిల్లా, జూలై 05 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శనివారం ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, జనగాం సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయంలో ఉన్న ప్రధాన ఈవీఎం గోదామును పరిశీలించారు. ఈ సందర్భంగా, కలెక్టర్ భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, నియంత్రణ పద్ధతులను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్ తహసీల్దార్, సహాయ అధికారి కలెక్టర్ కార్యాలయం, అధికారి (సూపరింటెండెంట్) ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# జవహర్ నవోదయ 6వ తరగతిలో ప్రవేశాలకు పరీక్ష

ములుగు జిల్లా, జూలై 05 (తీన్మార్ న్యూస్): వరంగల్ మామూనూరులోని జవహర్ నవోదయ విద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశాలకు 13 డిసెంబర్ 2025 నాడు ఎంపిక పరీక్ష నిర్వహించబడుతుందని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తెలిపారు. శనివారం అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తన ఛాంబర్లో ప్రిన్సిపాల్ బి. పూర్ణిమతో కలిసి జవహర్ నవోదయ విద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత విద్యాసంవత్సరంలో 5వ తరగతి చదువుతూ మే 1, 2014 నుండి జూలై 31, 2016 మధ్య జన్మించిన విద్యార్థులు ఎంపిక పరీక్షకు అర్హులు అన్నారు. విద్యార్థులు ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 3, 4వ తరగతులు చదివి ఉండాలన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు జూలై 29వ తేదీలోగా ఆన్‌లైన్‌లో www.navodaya.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మిగతా వివరాలకు హెల్ప్ లైన్ 9110782213, 7993263431 నంబర్లను సంప్రదించాలన్నారు.



# టెక్సాస్‌లో భారీ వర్షాలతో వరదలు

**24మంది మృతి ..30మంది బాలికల గల్లంతు**

**న్యూయార్క్:** అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురు-స్తున్నాయి. దీంతో వరదలు సంభవించాయి. టెక్సాస్ రాష్ట్రంలో భారీ వర్షాలు కురవడంతో నదులు ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. టెక్సాస్ వరదలు ముంచెత్తడంతో ప్రజలు విలవిలలాడి పోతున్నారు. భారీ వరదలు విలయతాండవం సృష్టించడంతో 24 మంది మృతి చెందారు. 30 మంది బాలికలు గల్లంతైనట్టు సమాచారం. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గ్వాడాలు పే నది ఉప్పొంగ ప్రవహిస్తుండడంతో లోతట్టు- ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ ప్రకృతి విపత్తులో ఇప్పటివరకు 24 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 20 మందికి పైగా బాలికలు గల్లంతయ్యారు. వీరికోసం రెస్క్యూ సిబ్బంది ముమ్మరంగా గాలిస్తున్నారు. వర్షాల కారణంగా హంట్ ప్రాంతంలోని గ్వాడాలుపే నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అనేక నివాసాలు నీట మునిగాయి. వీధుల్లోకి భారీగా వరద నీరు చేరింది. ఇప్పటి వరకు 24 మంది మృతి చెందినట్లు స్థానిక అధికారులు ధ్రువీకరించారు. వరదల్లో చిక్కుకున్న దాదాపు 200 మందికి పైగా ప్రజలను రక్షించారు. గ్వాడాలుపే నదీ తీరంలో ఉన్న ప్రముఖ క్రిస్టియన్ క్యాంప్‌లో వేసవి శిక్షణాశిబిరం నిర్వహిస్తున్నారు. ఈ క్యాంప్‌ను వరదలు ముంచెత్తడంతో ఇందులో దాదాపు 23-25 మంది బాలికలు గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ఈ బాలికల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వారి ఆచూకీ తెలియజేయాలంటూ సామాజిక మాధ్యమాల్లో ఫొటోలు షేర్ చేస్తున్నారు. మరోవైపు, బాలికల కోసం అధికారులు తీవ్రంగా గాలిస్తున్నారు. పడవలు, హెలికాప్టర్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.

## ట్రంప్ సుంకాలకు తలొగ్గుతారు చూడండి

**పీయూష్ గోయల్ వ్యాఖ్యలకు రాహుల్ కౌంటర్**

**న్యూఢిల్లీ,జూలై5 :** ట్రంప్ సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని.. తన మాటలు నమ్మకపోతే రాసిపెట్టుకోవాలని విపక్షనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప చేసేదేమీ ఉండదని రాహుల్ పేర్కొన్నారు. మూడు నెలల క్రితం భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. 90 రోజుల విరామం తర్వాత అది అమల్లోకి రాకుండా ఉండేందుకు వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠ విధానాలను కలిగిఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. సమయం దాటిపోతున్నా ప్రధాని మోదీ సుంకాల తగ్గింపునకు అగ్రరాజ్యంతో ఎటువంటి చర్చలు జరపట్లేదని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ఇలాగే నిశ్శబ్దంగా ఉండి చివరికి ట్రంప్ విధించిన సుంకాలకు తలొగ్గడం తప్ప వేరే దారి ఉండదని వ్యాఖ్యానించారు.

## మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం

**ఒకేవేదికను పంచుకున్న ఠాక్రే సోదరులు**

**దాదాపు 20 ఏళ్ల తరవాత ఒక్కటైన వేళ**

**ఇక కలిసే సాగుతామని ఇద్దరూ ప్రకటన**



**ముంబై,జూలై5 :** మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. థాక్రే సోదరులు ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే మళ్లీ కలిశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదిక పంచుకున్నారు. ఇకపై ఇద్దరం కలిసే ఉంటామని ఈ సందర్భంగా సోదరులు స్పష్టం చేశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత విడిపోయిన అన్నదమ్ములు ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే శనివారంనాడు ఒకే వేదకను పంచుకోవడం మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. కుటుంబ సమేతంగా ఈ ఇరువురు నేతలు పాల్గొన్నారు. తమను ఒకచోట చేర్చడం ఎవరికీ సాధ్యం కాలేదని, బాల్ ఠాక్రే సైతం చేయలేకపోయిన పనిని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ రాష్ట్రానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవడం ద్వారా చేశారని రాజ్ ఠాక్రే ఈ సందర్భంగా వ్యాఖ్యానించడం ఆసక్తిగా మారింది. త్రిభాషా విధానం అమలుకు సంబంధించిన ఉత్తర్వులను మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇవాళ ముంబైలో 'వాయిస్ ఆఫ్ మరాఠీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శివసేన చీఫ్ ఉద్ధవ్ థాక్రే, మహారాష్ట్ర నవ నిర్మాణ సేన చీఫ్ రాజ్ థాక్రే ఇద్దరూ కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. 2005లో విడిపోయిన ఈ ఇద్దరు అన్నదమ్ములు 20 ఏళ్ల తర్వాత ఇప్పుడు మళ్లీ కలుసుకోవడం మహా రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. అన్నదమ్ముల కలయికపై ఇరు పార్టీల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వల్లే తాము కలిశామని రాజ్ థాక్రే వ్యాఖ్యానించారు. సీఎం రాష్ట్రానికి వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయమే తమని కలిపిందన్నారు. అనుకోకుండానే ఒకే వేదికపై చేర్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై థాక్రే సోదరులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇకపై తామిద్దరం ఒక్కటిగా ఉంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కాగా, అన్నదమ్ములిద్దరూ చివరి సారిగా 2005లో ఒకేవేదికపై కనిపించారు. ఆ తర్వాత శివసేనలో గొడవల కారణంగా రాజ్ థాక్రే పార్టీ వీడారు. 2006 మార్చి 9వ తేదీన సొంతంగా మహారాష్ట్ర నవ నిర్మాణ సేనను స్థాపించారు.కాగా, రాజ్ వ్యాఖ్యలపై దేవేంద్ర ఫడ్నవిస్ తొలిసారి స్పందించారు. ఠాక్రే కజిన్లను కలిపానంటూ తనకు క్రెడిట్ ఇవ్వడంపై ఫడ్నవిస్ థాంక్స్ చెప్పారు.

# భారీ వర్షాలు వరదలతో హిమాచల్ అతలాకుతలం

**వరదలతో కొట్టుకుపోయిన రోడ్లు, భవనాలు, వంతెనలు**

**ఇప్పటికే 72 మంది మృతి చెందారని వెల్లడి**

**700 కోట్లకు పైగానష్టం వాటిల్లిందన్న సిఎం సుఖ్వీందర్**



**సిమ్లా,జూలై 5 :** హిమాచల్ ప్రదేశ్‌లో రుతుపవనాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వీటి ప్రభావంతో కురుస్తున్న కుండపోత వర్షాలతో హిమాచల్ ప్రాంతంలో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. కొండచరియలు విరిగి పడుతున్నారు. ఇప్పటివరకూ 72 మంది మృతి చెందారు. 40 మంది గల్లంతయ్యారు. ఎడతెరిపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా 500కి పైగా రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో వరద సహాయక చర్యలు ముమ్మరం కొనసాగుతున్నాయి. 7 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని అంచనా నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. ఈ ఏడాది భారీ వర్షాలతో హిమాచల్ ప్రదేశ్ అతలాకుతలమవుతోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా ఆకస్మిక వరదలు, భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుండి కనీసం 72 మంది ప్రాణాలు కోల్పోయారని, 40 మంది గల్లంతయ్యారని, 100 మందికి పైగా గాయపడ్డారని ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు నివేదించారు.



రాష్ట్రంలో 14 ప్రాంతాల్లో భారీ వర్షాలు సంభవించాయని, మౌలిక సదుపాయాలను తీవ్రంగా దెబ్బతీశాయని ముఖ్యమంత్రి సుఖు చెప్పారు. రాష్ట్ర అత్యవసర ఆపరేషన్ సెంటర్ ప్రాథమిక అంచనాల ప్రకారం, భారీ వర్షాల వల్ల కలిగిన నష్టం రూ.541 కోట్లుగా అంచనా వేయగా, వాస్తవ నష్టాలు రూ.700 కోట్లకు దగ్గరగా ఉండవచ్చని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నష్టానికి సంబంధించి ఇంకా నివేదికలు వస్తున్నాయి. అనేక భవనాలు, రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. కాంగ్రా, సిర్మౌర్, మండి జిల్లాల్లో ఆదివారం అతి భారీ నుండి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని స్థానిక వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఇక ఇవాళ, సోమ, మంగళవారాల్లో ఉనా, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, చంబా, సోలన్, సిమ్లా, కులు జిల్లాలకు కూడా ఆరంజ్ అలర్ట్స్ జారీ చేశారు. ఆరంజ్ అలర్ట్ తీవ్రమైన వాతావరణ ముప్పును సూచిస్తుంది. జిల్లాల వారీగా మృతుల సంఖ్య వివరాలు చూస్తే, మండిలో డజనుకు పైగా చనిపోగా, 40 మంది తప్పిపోయినట్లు- సమాచారం. కాంగ్రా జిల్లాలో 13 మంది మరణించారు. చంబా జిల్లాలో 6 గురు, సిమ్లా జిల్లాలో 5 మంది, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, కిన్నౌర్, కులు, లాహౌల్ స్పితి, సిర్మౌర్, సోలన్, ఉనాలో కూడా మరణాలు సంభవించాయి. ఇప్పటికే పలు మార్లు రెడ్, ఆరంజ్ రెయిన్ అలర్ట్స్ జారీ చేశారు.

# ఎన్‌డిఎకు జాతి ప్రయోజనాలే ముఖ్యం

**ఏదేశంతో అయినా ఒప్పందాల్లో ఇదే ప్రధానం**

**కాంగ్రెస్ విమర్శలను తిప్పికొట్టిన కేందరమంత్రి పీయూష్**




**న్యూఢిల్లీ,జూలై5 :** ఎన్డీఏ ప్రభుత్వానికి జాతీయ ప్రయోజనాలే మొదటి ప్రాధాన్యత అని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సుంకాల విషయంలో ప్రధాని ఓ నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం దేశ ప్రజల గురించి పట్టించుకోక పోవడం వల్ల బలహీనంగా మారిన దేశాన్ని బలమైన, అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారన్నని తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీపై గోయల్ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ హయాంలో ఆ పార్టీ నేతలు జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకమైన ఇతర దేశాలతో ఒప్పందాలు చేసుకున్నారని వ్యాఖ్యానించారు. భారత్‌కు ప్రపంచంలోని ఏ దేశంతో అయినా పోటీ- పడగలిగే సామర్థం ఉందని తాము విశ్వాసిస్తున్నామన్నారు. ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటే మాత్రమే ఏ దేశంతో అయినా వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడానికి భారత్ సంసిద్ధతను వ్యక్తం చేస్తుందని గోయల్ అన్నారు. అలా కానీ పక్షంలో ఎట్టిపరిస్థితుల్లోనే ప్రపంచ దేశాలతో వాణిజ్య సంబంధాలను ఏర్పరుచుకోమని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్.. మారిషస్, యునైటె-డ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, నార్వే, యూకే వంటి దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని గోయల్ వెల్లడించారు. ప్రస్తుతం ఈయూ దేశాల కూటమి, అమెరికా, ఒమన్, పెరూ, చిలీ సహా ఇతర అభివృద్ధి చెందిన దేశాలతోనూ వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తోందని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. యూఎస్ పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. గడువు ఆధారంగా కీలకమైన వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకునేందుకు దేశం ఎప్పుడూ తొందరపడదని అన్నారు. రెండు వర్గాలకు లాభదాయకంగా ఉంటేనే అంగీకరిస్తుందన్నారు. అమెరికాతో కుదుర్చుకోనున్న ఒప్పందంలో భాగంగా భారత్ కొన్ని కీలక రంగాల్లో సుంకాల నుంచి అగ్రరాజ్యాన్ని సడలింపు కోరుతోంది. ఇందులో టెక్స్టైల్స్, రత్నాలు, ఆభరణాలు, దుస్తులు, ఎ÷-లాస్టిక్స్, రసాయనాలు, రొయ్యలు, నూనె గింజలు, ద్రాక్ష, అరటిపండ్లు వంటివి ఉన్నాయి. మరోవైపు అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ర్ వాహనాలు), వైన్స్, పెట్రో కెమికల్ ఉత్పత్తులు, పాడి ఉత్పత్తులు రంగాల్లో సుంకాల సడలింపు కోరుతోంది. అయితే ఈ సడలింపులను ఆమోదిస్తే, మన దేశంలో రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నిత అంశమైనందున, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపులకు భారత్ ససేమిరా అంటోంది. వాణిజ్య చర్చల నిమిత్తం ఇటీవల అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగివచ్చింది. దీంతో అమెరికా-భారత్ మధ్య ఈనెల 9లోగా మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది.

# అమర్‌నాథ్ మార్గంలో ప్రమాదం

**వరుసగా ఢీకొన్న బస్సులు**

**శ్రీనగర్,జూలై5 :** అమర్‌నాథ్ యాత్రికులు వెళ్తోన్న బస్సులకు ప్రమాదం జరిగింది. వరుసగా ఒకదానినొకటి ఐదు బస్సులు ఢీకొనడంతో 36 మంది యాత్రికులు గాయపడ్డారు. జమ్మూకశ్మీర్లోని రాంబన్ జిల్లా చందర్‌కోట్ వద్ద పహల్గాం బేస్ క్యాంప్‌నకు వెళ్తుండగా ఈ ఘటన చోటు-చేసుకుంది. క్షతగాత్రులను రాంబన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. యాత్రికులు అల్పాహారం చేయడం కోసం చందర్‌కోట్ వద్ద వాహనాలు నిలిపిఉంచారు. అప్పుడే ఒక బస్సు నియంత్రణ కోల్పోయి, ఆగిఉన్న వాటిని ఢీకొట్టింది. దాంతో వాహనాలు ఒకదానికొకటి ఢీకొనడంతో యాత్రికులు గాయపడ్డారు. ప్రమాదం జరిగి నప్పటికీ బాధితుల్లో ఎక్కువమంది యాత్రను కొనసాగించడానికే మొగ్గు చూపుతున్నారని రాంబన్ పోలీసు ఉన్నతాధికారి కుల్బీర్‌సింగ్ వెల్లడించారు. అయితే కొందరికి గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో వారు ఆగిపోవాల్సి వచ్చిందని చెప్పారు. ఇక దెబ్బతిన్న బస్సులను మార్చడంతో యాత్ర ప్రారంభమైనట్లు- చెప్పారు. జులై 3 నుంచి అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమైంది. కట్టుదిట్టమైన భద్రత మధ్య 5,880 మందికి పైగా భక్తుల తొలి బ్యాచ్ బుధవారం జమ్ము నుంచి బయల్దేరింది. సాధారణంగా యాత్రికులు పహల్గాం మార్గంతో పాటు- బాల్తాల్ మీదుగా ప్రయాణిస్తుంటారు. ఈ రెండు మార్గాలను ఇప్పటికే 'నో ఫ్లయింగ్ జోన్'గా ప్రకటించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఈసారి భద్రతను మరింత పటిష్ఠం చేసినట్లు- జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా వెల్లడించారు.






# ఆర్థిక వైఫల్యాలకు చికిత్స లేదా?

బ్యాంకులకు లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారంతా విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. దేశంలోనే ఉన్న మరికొందరు ఎగవేతదారులు రాజకీయాలను అడ్డం పెట్టుకుని దర్జాగా బతికేస్తున్నారు. రాజకీయాల్లో ఉంటూ అవినీతికి పాల్పడుతున్న వారు పదవులు వెలగబెడుతున్నారు. రాష్ట్రాల వనరులను లూటీ చేసిన వారు,దేశ సంపదను లూటీ చేసిన వారు పదవులతో మనలను పాలిస్తున్నారు. రాజకీయ నాయకుల, వ్యాపారుల అవినీతి కారణంగా దేశ వనరులు దెబ్బతింటున్నాయి. ఖజానా ఖాళీ అవుతోంది. వారి జీత భత్యాలు, వారి విలాసాల కారణంగా లక్షల కోట్లు ఏటా వృధా అవుతున్నాయి. ప్రజాస్వామ్యంలో రాజకీయ నాయకులను మేపడానికి అవుతున్న లెక్కలు చూస్తే ఆశ్చర్యం కలగమానదు. అధికారం, దర్పం అనుభవించడానికే చాలామంది రాజకీయాల్లో ఆసక్తి చూపుతున్నారు. కానీ సామాన్యులు, ఓట్లేసిన వారు మాత్రం అడుక్కునే పరిస్థితి కల్పించి వారికి బిచ్చమేస్తున్నారు. కిలోరూపాయి బియ్యం, పెన్షన్ల పందేరాలతో పాలనను చేస్తున్నట్లు భ్రమింప చేస్తున్నారు. అవినీతి, అక్రమాల కట్టడి చేయడంలో పాలకులు పూర్తిగా విఫలం అవుతున్నారు. అనేక అక్రమాలు వెలుగుచూస్తున్నా..అరికట్టడంలో విఫలం అవుతున్నారు. అత్యాచారాలు, హత్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చాక అశ్లీలత పెరిగిపోయింది. అశ్లీల వెబ్‌సైట్లను అరికట్టడం లేదు. పాన్,గుట్కా, మందులకు సంబంధించి ప్రకటనలు యదేచ్ఛగా టీవీల్లో వచ్చేస్తున్నాయి. అశ్లీల ప్రకటనలు కూడా యువతను పెడదారి పట్టిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే ఇటీవలి కాలం వరకు లోన్ యాప్ వాల్లు చేసిన హింసాకాండ అంతా ఇంతాకాదు. వడ్డీలతో డబ్బులు సంపాదించాలనుకున్న వారు ఇలా ఏర్పాటు చేసి ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్న తీరును చూశాం. ఇక దేశంలో విరివిగా రుణాలు ఇచ్చి, ఉపాధిరంగాలను ప్రోత్సహిస్తే యువత సమస్య తీరేది. నిరుద్యోగు లకు ఉపాధి దక్కేది. భారతీ-య బ్యాంకులు సామాన్యులకు రుణాలు ఇవ్వండంలో ఎంత కఠినంగా ఉంటున్నాయో వేరుగా చెప్పనక్కర లేదు. సూటుబూటు వేసుకుని వచ్చే వారికి అప్పనంగా వేలకోట్లు కట్టబెట్టి రుణాలు ఇస్తున్న బ్యాంకులు.. సామాన్యులకు మాత్రం లక్ష ఇవాలంటే సవాలక్ష కొర్రీలు పెడుతున్నాయి. మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారు ఇలాగే బ్యాంకులకు వేలకోట్లు ఎగవేసి విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో వీరిని పట్టుకుని తీసుకుని రావడంలో పూర్తిగా విఫలం అయ్యారు. నిజానికి మన బ్యాంకులు సులభంగా పేద, మధ్య తరగతి ప్రజలకు రుణాలు ఇచ్చినట్లయితే ఉపాధి రంగం బలపడేది. పెట్టుబడుల కోసం విదేశాల చుట్టూ తిరగాల్సిన అవసరం వచ్చేది కాదు. లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారిని ఏమీ చేయలేక బ్యాక్లరు చేతులెత్తేస్తు న్నారు. రాయపాటి సాంబశివరావు లాంటి రాజకీయవేత్తలు వందల కోట్లు ఎగవేసినా కిమ్మనరు. నిజానికి ఏళ్లతరబడి బ్యాంకుల్లో అకౌంట్లు పెట్టి నడుపుతున్న సామాన్యుల అవసరాలను గుర్తించడంలో బ్యాంకులు పూర్తిగా విఫలమయ్యాయని చెప్పాలి. ప్రధాని ప్రవేశ పెట్టిన రుణ పథకాలు కూడా సామాన్యులందరికీ అందడం లేదు. అలాగే ప్రజలు కూడా ఇచ్చిన రుణాలు చెల్లించాలన్న శ్రద్ధ కనబర్చకపోవడం కూడా ప్రధాన కారణంగా చూడాలి. రుణమిస్తే ఎగవేయవచ్చన్న ఆలోచన కూడా ప్రజల్లో బాగా బలపడిపోయింది. అందుకే ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలు ప్రజల అవసరాలను గుర్తించి వారిని లోబర్చుకుంటున్నారు. రుణాల పేరుతో వారిని జలగల్లా పీలుస్తున్నారు. ఎటువంటి ష్యూరిటీ లేకుండా... మన గురించి తెలియకుండా.. కనీసం ముఖం చూడకుండా లోన్ ఇస్తామంటే ఎవరు కాదంటారు? అవసరం ఉన్నా లేకున్నా తీసుకుంటారు! కానీ, ఆ తరువాతే అసలు సినిమా మొదలవుతుంది. ఫోన్లలోనే బెదిరింపులు, వేధింపులు వస్తుంటాయి. అప్పుల యాప్‌ల వలలో చిక్కుకున్నట్లే! అసలుకు ఎన్నో రెట్లు వడ్డీ కట్టిన వారు కొందరయితే... డబ్బులు కట్టలేక... పరువు పోతోందనే ఆవేదనతో ఆత్మహత్యలు చేసుకుంటున్న వారు మరికొందరు! దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల ప్రజలు అప్పుల యాప్‌ల బారిన పడ్డారని.. పెరుగుతన్న బాధితులు సంఖ్యను బట్టి అర్థం చేసుకోవచ్చు. కరోనా కారణంగా చాలామంది ఉద్యోగాలు పోయి..ఉపాధి కూలిపోయి...చేతుల్లో డబ్బులు లేక ఇలాంటి యాప్‌లను ఆశ్రయించరు.చేస్తున్న ఉద్యోగాలు ఊడిపోవడంతో... అప్పు ఇచ్చే వారికోసం చాలామంది ఎదురు చూస్తున్నారు. సరిగ్గా ఇలాంటి వారినే అప్పుల యాప్‌లు వలలో వేసుకుంటున్నాయి. ష్యూరిటీలేదంటూనే... నిబంధనల్లో భాగంగా ఫోన్‌లోని కాంటాక్ట్స్ మె-ంత్తం 'యాక్సెస్' తీసుకుంటాయి. అలా తమ వలలో చిక్కుకున్న వారిని వడ్డీ మీద వడ్డీ లాగుతారు. కట్టలేని పరిస్థితి వస్తే... ఫోన్లు చేసి వేధిస్తారు. బెదిరిస్తారు. అప్పు తీసుకున్న వారి ఫోన్లలోని కాంటాక్ట్స్‌కు మెసేజ్‌లు పంపిస్తారు. జాతీయ బ్యాంకుల అండ లేకపోవడంతో రుణ యాప్ నుంచి అప్పు తీసుకుని... ఎంతోమంది ఊబిలో కూరుకు పోతున్నారు. హైదరాబాద్, బెంగళూరు, ముంబై, చెన్నై లాంటి నగరాలు కేంద్రంగా ఎన్నెన్నో యాప్‌లు పుట్టుకొస్తు న్నాయి. ఈ యాప్‌లు... చైనాకు చెందినవిగా పోలీసులు చెబుతున్నారు. కొందరు దేశంలోని నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌తో ఒప్పందం కుదుర్చుకుని, రుణాలిస్తున్నట్లు సైబర్ పోలీసులు అనుమానిస్తున్నారు. మరి కొందరు ఆర్బీఐ మార్గదర్శకాలను పట్టించుకోకుండా అధిక వడ్డీలు వసూలు చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని అరికట్టడమే గాకుండా బ్యాంకుల రుణ పద్ధతిని ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్చాలి. బ్యాంకులు ప్రజల డబ్బుతో పెద్దలకు దోచిపెట్టడం గాకుండా బతికేందుకు అసవరమైన విధంగా రుణాలు ఇవ్వగలగాలి.

# జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి

## జూలై5న రచయిత జయంతి



**విజయవాడ :** జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ1927 జూలై 5వ తేదీన కృష్ణా జిల్లా లోని నందిగామ తాలూకా కంచికచర్ల సమీపంలోని మోగులూరు గ్రామంలో రావూరి కోటయ్య, మల్లికాంబ దంపతులకు జన్మించారు. వీరి విద్యాభ్యాసం 8వ తరగతి వరకే సాగింది. వీరిది దేశభక్తుల

కుటుంబం. తండ్రి స్వాతంత్య్ర సంగ్రామంలో పాల్గొన్నారు. పేదరికంతో చినిగిన బట్టలు వేసుకున్నందుకు తరగతి గదిలో జరిగిన అవమానాల కారణంగా 8వ తరగతి అభ్యసిస్తున్నప్పుడు మధ్యలోనే చదువు ఆపివేశారు. బతుకు పోరాటం కోసం కూలీగా పనిచేశారు. తిండి కోసం సైన్యంలో చేరారు. 1948లో వివాహం అనంతరం తెనాలి చేరి అక్కడ ఒక ప్రెస్సులో పనిచేశారు. కొన్నాళ్ళ తర్వాత ఒక పత్రికకు ఉపసంపాదకుడుగా పనిచేశారు. ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి కొన్నాళ్ళు ఒక కంపెనీలో సేల్స్‌మన్‌గా, ఆ తర్వాత హైదరాబాదు ఆకాశవాణి కేంద్రంలో కళాకారునిగా చేరినారు.పేదరికం నుంచి జ్ఞానపీఠ్ అవార్డు వరకు అతను సాగించిన జీవన సమరం ఎన్నో మలుపులు తిరిగింది.భరద్వాజ తన తొలి కథను 16 ఏళ్ల ప్రాయంలో వ్రాశారు. ఇది జానపద శైలిలోసాగే కథ. భరద్వాజపై చలం ప్రభావం అధికంగా ఉన్నది. చిన్నప్పుడు తాను పడ్డ కష్టాలు, బాధలు రావూరి రచనల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. ఆయన రచనలో సాహిత్యమే కాదు, సాంఘిక విలువలూ కనిపిస్తాయి. రావూరి భరద్వాజను నిలబెట్టే రచనల్లో అతి

ముఖ్యమైనది పాకుడురాళ్లు నవల. భారత దేశపు అత్యున్నత సాహితీ పురస్కారం 'జ్ఞానపీఠ అవార్డు' అందుకున్న మూడవ తెలుగు సాహిత్య దిగ్గజం డాక్టర్ రావూరి భరద్వాజ. ఆయన కలం నుండి జాలువారిన అద్భుత సంచలన నవల 'పాకుడు రాళ్ళు' ఏప్రిల్ 17, 2013న ఈయనకు ప్రకటించబడ్డ జ్ఞానపీఠ్ అవార్డు తెలుగు సాహిత్యానికే గర్వకారణం. విశ్వనాథ సత్యనారాయణ, సి.నారాయణరెడ్డిల సరసన ఇతన్ని ఈ అవార్డు చేర్చిననూ రచనా ప్రపంచంలో ఇతని శైలి మాత్రం అంతకంటె గొప్పది.

# వారసత్వ ఆస్తి కేసులో సైఫ్‌కు చుక్కెదురు

## ఎనిమీ ప్రాపర్టీపై వేసిన కేసు కొట్టివేత



**భోపాల్ :** దివంగత క్రికెటర్ పటౌడీ కుమారుడు బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌కు మధ్యప్రదేశ్ హైకోర్టులో చుక్కెదురైంది. మధ్యప్రదేశ్‌లోని తన పూర్వీకుల ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా పేర్కొనాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సైఫ్ అలీఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టి వేసింది. ఈ ఆస్తికి సంబంధించి ప్రభుత్వానికి హక్కులు సంక్రమిస్తాయి. ఎనిమీ ప్రాపర్టీ కింది ఇవి దఖలు పడ్డాయి. దీనిని సవాల్ చేస్తూ వేసిన పిటిషన్ తిరస్కరణకు గురయ్యింది. సైఫ్ కుటుంబానికి చెందిన రూ.15వేల కోట్ల ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా నిర్ణయిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా ఈ విషయంపై మరోసారి విచారణ జరపాలని, ఏడాదిలోగా తుది నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది. తాజా పరిణామంతో ఆ ఆస్తుల యాజమాన్య హక్కులపై సందిగ్ధం నెలకొంది. భోపాల్‌లో సైఫ్ కుటు-ంబానికి అతడి నాన్నమ్మ సాజిదా సుల్తాన్ నుంచి పలు విలాసవంతమైన భవంతులు వారసత్వంగా వచ్చాయి. భోపాల్ చివరి నవాబు హమీదుల్లా ఖాన్ కుమార్తె సాజిదా. ఆయన పెద్ద కుమార్తె అబీదా సుల్తాన్ దేశ విభజన నేపథ్యంలో 1950లో పాకిస్థాన్‌కు వలస వెళ్లారు. సాజిదా ఇక్కడే నివసిస్తూ పటౌడీ నవాబు అయిన ఇఫ్తిఖర్ అలీఖాన్(సైఫ్ తా)ను వివాహమాడారు. సాజిదాకు ఆమె తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన ఆస్తులు కాలక్రమంలో ఆమె వారసులైన సైఫ్ కుటు-ంబానికి దక్కాయి. అయితే హమీదుల్లాకు చట్టబద్ధ వారసురాలు అబీదా మాత్రమే అని, ఆమె పాక్‌కు వలస వెళ్లినందువల్ల ఎనిమీ యాక్ట్ ప్రకారం ఆ ఆస్తులను కాందిశీకుల ఆస్తులుగా గుర్తిస్తున్నట్లు కస్టోడియన్ ఆఫ్ ఎనిమీ ప్రాపర్టీ కార్యాలయం 2015లో ప్రకటించింది. దీన్ని సవాలు చేస్తూ సైఫ్ కుటుంబసభ్యులు మధ్యప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా దీనిని కోర్టు తిరస్కరించడంతో ఇక ఆశలు వదులుకోవాల్సిందే.

# అతనిదంతా క్రిమినల్ మనస్తత్వం

## క్రికెటర్ షమీపై మాజీ భార్య హసీన్ జహాన్



**కోల్‌కతా :** టీమ్‌ఇండియా సీనియర్ బౌలర్ మహ్మద్ షమీపై అతడి మాజీ భార్య హసీన్ జహాన్ సంచలన ఆరోపణలు చేశారు. అతడో కర్కశ వ్యక్తిత్తం కలిగిన వ్యక్తి అని దుయ్యబట్టారు. ఇటీవల విడాకుల సందర్భంగా తనకు ఇచ్చే భరణం సరిపోదని ఆమె తెలిపింది. తాజాగా అతడు వ్యక్తిత్వం లేని, క్రూరమైన మనస్తత్వం కలిగిన వాడని, అందుకే తనను ఎంతగానో వేధించాడని ఆమె ఆరోపించారు. వీరి విడాకుల కేసుకు సంబంధించి ఇటీవల కలకత్తా హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. 2018లో హసీన్ అతడిపై గృహహింస కేసు పెట్టింది. దీనిపై కొన్నేళ్లుగా విచారణ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఇటీవల హసీన్, ఆమె కుమార్తె సంరక్షణ కోసం రూ.4 లక్షలను భరణం కింద చెల్లించాలని షమీని కలకత్తా హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో షమీని విమర్శిస్తూ హసీన్ జహాన్ ఇన్‌స్టా వేదికగా సుదీర్ఘ పోస్ట్ చేశారు. గత ఏడేళ్లుగా మన మధ్య న్యాయపోరాటం జరుగుతోంది. నీ క్యారెక్టర్ లేనితనం, దురాశ, క్రూరమైన మనస్తత్వంతో సొంత కుటుంబాన్నే చేజేతులా నాశనం చేశావ్. మమ్మల్ని చంపడానికి, మా పరువు తీసి వేధించడానికి, నన్ను ఓడించడానికి నువ్వు ఎంతమంది క్రిమినల్స్‌కు డబ్బు ఇచ్చి ఉంటావ్. దానివల్ల నువ్వు ఏమైనా సాధించావా? పురుషాధిక్య సమాజంలో నాపై నిందలేసి నువ్వు మద్దతు కూడగట్టు-గలవేమో..! కానీ, ఏదో ఒకరోజు నీకు కూడా కష్టకాలం మొదలవుతుంది. అప్పుడు నీకు అండగా నిలిచినవాళ్లే నిన్ను తరిమేస్తారు. చట్టంపై నాకు నమ్మకం ఉందని షమీని ఆమె దుయ్యబట్టారు. క్రిమినల్స్, వేశ్యలకు నువ్వు ఇచ్చిన డబ్బును.. మన కుమార్తె చదువు కోసం వెచ్చించి ఉంటే, మన భవిష్యత్తు కోసం ఉపయోగించి ఉంటే ఇప్పుడు మన జీవితం ఎంతో బాగుండేది. మనమంతా ఎంతో మర్యాదగా జీవించేవాళ్లం అంటూ హసీన్ జహాన్ రాసుకొచ్చారు. నాకు ఆ భగవంతుడు ఎంత ధైర్యాన్ని, సహనాన్ని ఇచ్చాడో చూడు. నిజం కోసం నేను ఏళ్లతరబడి పోరాడుతూనే ఉన్నాను... ఉంటాను కూడా. అందుకే, నువ్వు ఎంతమంది క్రిమినల్స్‌తో చేతులు కలిపినా నన్ను ఏమీ చేయలేకపోతున్నావ్. ఈ 2014లో హసీన్‌తో షమీకి వివాహమైంది. వీరికి కుమార్తె జన్మించింది. అయితే, ఆ తర్వాత వీరిద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో విడివిడిగా ఉంటున్నారు.

# మసూద్ అజహార్, హఫీజ్ సయీద్‌లు ఎక్కడ?

## మా దగ్గరే ఉంటే అడ్రస్ చెప్పండి

## పాక్ నేత బిలావల్ భుట్టో వ్యంగ్య వ్యాఖ్యలు




**లాహోర్ :** మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, జైషే మహ్మద్ ముఠా అధినేత మసూద్ అజార్, లష్కరే తోయిబా చీఫ్ హఫీజ్ సయీద్‌లు ఎక్కడున్నారో చెప్పాలని ఆ దేశ మాజీ మంత్రి, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ అధినేత బిలావల్ భుట్టో అన్నారు. వీరు పాకిస్థాన్‌లో స్వేచ్ఛగా తిరుగుతున్నారని భారత్ ఎన్నిసార్లు చెబుతున్నా.. పాక్ మాత్రం దాన్ని అంగీకరించట్లేదు. తాజాగా బిలావల్ భుట్టో కూడా మరోసారి అబద్ధాలతో ముందుకు వచ్చి అమాయకత్వం నటించారు. మసూద్ ఎక్కడున్నాడో తమకు తెలియదని అంటున్నారు. అతడు పాక్‌లో ఎక్కడున్నాడో భారత్ చెబితే సంతోషంగా అరెస్టు చేస్తామంటూ వ్యంగ్యంగా మాట్లాడారు. ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో బిలావల్ భుట్టో ఈ వ్యాఖ్యలు చేశారు. హఫీజ్ సయీద్ స్వేచ్ఛగా తిరుగుతున్నాడంటూ వస్తున్న వార్తలు అవాస్తవం. అతడు పాక్ కస్టడీలోనే ఉన్నాడు. ఇక, మసూద్ అజార్ విషయానికొస్తే అతడు ఎక్కడున్నాడో మేం గుర్తించలేకపోతున్నాం. అరెస్టు చేయలేకపోతున్నాం. గతంలో జరిగిన కొన్ని ఘటనలను గుర్తుచేసుకుంటే.. బహుశా అతడు అఫ్గానిస్థాన్‌లో ఉండి ఉంటాడని భావిస్తున్నాం. ఒకవేళ అతడు పాక్ గడ్డ పైనే ఉన్నట్లు- భారత ప్రభుత్వం మాకు కచ్చితమైన సమాచారం ఇస్తే.. మేం సంతోషంగా అతడిని అరెస్టు చేస్తాం. కానీ, న్యూఢిల్లీ ఆ వివరాలు ఇవ్వదని అంటూ భుట్టో ఆరోపణలు చేశారు. ఇటీవల జమ్మూకశ్మీర్‌లో జరిగిన పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతంగా చేపట్టిన సంగతి తెలిసిందే. పాక్, పీఓకేలోని జైషే, లష్కరే ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా భీకర దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో ఉగ్రముఠాల ప్రధాన కార్యాలయాలు ధ్వంసమయ్యాయి. అంతేకాదు.. భారత్ దాడుల్లో తమ కుటుంబంలో 10 మంది చనిపోయారని మసూద్ అజార్ చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ఈ పరిణామాల వేళ.. భుట్టో తాజాగా చేసిన వ్యాఖ్యలు దాయాది ద్వంద్వవైఖరికి అద్దం పడుతున్నాయి. పాక్ కేంద్రంగా పనిచేస్తున్న జైషే మహ్మద్ ఉగ్ర ముఠా అధినేత అయిన మసూద్.. భారత్‌లో పలు భీకర దాడులకు సూత్రధారి. 1995లో భారత్ అతడిని అరెస్టు చేసింది. అయితే, 1999లో కొందరు ఉగ్రవాదులు విమానాన్ని హైజాక్ చేసి అతడిని విడిపించుకున్నారు. ఆ తర్వాత అతడు జైషేను స్థాపించాడు. 2001లో పార్లమెంట్‌పై జరిగిన ఉగ్రదాడి, 2008లో ముంబయిలో జరిగిన బాంబు పేలుళ్లలోనూ ఇతడి ప్రమేయం ఉంది. 2019లో మసూద్‌ను ఐరాస అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. అయినా అతడిని అప్పగించడంలో పాక్ మెలికలు పెడుతునే ఉంది.

# భారీ ఆధిక్యంలో భారత్

## ఇంగ్లాండ్ 407 ఆలౌట్..



ఇంగ్లాండ్ తో జరుగుతున్న తొలిటెస్టులో భారత్ భారీ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సంపాదించింది. శుక్రవారం మూడోరోజు ఓవర్ నైట్ స్కోరు 77/3 తో ఆటను కొనసాగించిన ఇంగ్లాండ్ 89.3 ఓవర్లలో 407 పరుగులకు ఆలౌటైంది. దీంతో భారత్ కు 180 పరుగుల భారీ ఆధిక్యం దక్కింది. వికెట్ కీపర్ బ్యాటర్ జెమీ స్మిత్ (207 బంతుల్లో 184 నాటౌట్, 21 ఫోర్లు, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ (6/70) ప్రధాన పేసర్ గా ముందుండి జట్టును నడిపించి, హైయ్యెస్ట్ వికెట్లు తీశాడు. ఇప్పటికే వికెట్ క్షీణిస్తుండటంతో నాలుగో ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ చేయడం కష్టంగా మారనుంది. దీంతో వీలైనంత త్వరగా పరుగులు సాధించి, ఇంగ్లాండ్ కాస్త భారీ టార్గెట్ ను నిర్దేశించ గలిగితే, ఇండియాకు విజయం దక్కవచ్చని తెలుస్తోంది. ఓవర్ నైట్ స్కోరు తో శుక్రవారం బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్ కు సిరాజ్ డబుల్ షాకిచ్చాడు. ఆట ఆరంభంలోనే జో రూట్ (22), కెప్టెన్ బెన్ స్టోక్స్ ను డకౌట్ చేశాడు. దీంతో 84 పరుగులకే సగం వికెట్లు కోల్పోయింది. ఈ దశలో బ్యాటింగ్ కి వచ్చిన స్మిత్.. హేరీ బ్రూక్ (234 బంతుల్లో 158,17 ఫోర్లు, 1 సిక్సర్) తో కలిసి అద్భుత భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. వీరిద్దరూ ఆరంభం నుంచే ఎదురుదాడికి దిగి, సత్ఫలితాన్ని సాధించారు. వికెట్లు కోల్పోయినా వేగంగా పరుగులు రాబట్టారు. ముఖ్యంగా స్మిత్ దూకుడుగా ఆడుతూ లంచ్ లోపే 80 బంతుల్లో సెంచరీ నమోదు చేశాడు. కాసేపటికే బ్రూక్ కూడా సెంచరీని పూర్తి చేసుకున్నాడు. లంచ్ తర్వాత మొత్తం సెషన్ ఆడి, భారత బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టారు. టీ విరామం వరకు బ్యాటింగ్ చేశారు. అయితే ఆరో వికెట్ కు 303 పరుగులు జోడించాక, ఆకాశ్ దీప్ మ్యాజిక్ డెలివరితో బ్రూక్ ను ఔట్ చేసి ఈ భాగస్వామ్యానికి తెరదింపాడు..స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా లేని లోటును పూరిస్తూ, అనుభవం గల బౌలర్ గా సిరాజ్ జట్టును ముందుండి నడిపించాడు. ముఖ్యంగా ఇంగ్లాండ్ టెయిల్ ను త్వరగా పెవిలియన్ కు పంపడంతో భారత్ కు భారీ ఆధిక్యం దక్కింది. అంతకుముందు క్రిస్ వోక్స్ (5)ను ఆకాశ్ దీప్ స్లిప్ క్యాచ్ ద్వారా ఔట్ చేశాడు. ఆ తర్వాత సిరాజ్.. వరుసగా బ్రైడెన్ కార్స్, జోష్ టంగ్, షోయబ్ బషీర్ లను డకౌట్లు చేసి ఫైఫర్ తో పాటు ఆరు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. మరోవైపు ఆకాశ్ దీప్ నాలుగు వికెట్లతో రాణించాడు. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ లోని పది వికెట్లను ఈ ఇద్దరు పేసర్లే తీయడం విశేషం. మరో ఎండ్ లో నాటౌట్ గా నిలిచిన స్మిత్.. అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన ఇంగ్లాండ్ వికెట్ కీపర్ గా రికార్డులకెక్కాడు. ఓవరాల్ గా ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ లో ఆరుగురు బ్యాటర్లు డకౌట్ కావడం విశేషం. ఇక తొలి ఇన్నింగ్స్ లో ఇండియా 587 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే.

## అంపైర్‌తో బెన్ స్టోక్స్ వాగ్వాదం!



మూడో రోజు టీమిండియాకు యశస్వి జైస్వాల్ రూపంలో ఒకే ఒక దెబ్బ తగిలింది. రెండో ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ 22 బంతుల్లో 28 పరుగులు చేసి ఔటయ్యాడు. అయితే యశస్వి జైస్వాల్ ఔటైన బంతికి ఆయన డీఆర్ఎస్ కూడా తీసుకున్నాడు. దీనిపై ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆ సమయంలో బెన్ స్టోక్స్ అంపైర్లతో వాగ్వాదానికి కూడా దిగారు.అసలు విషయమేమిటంటే.. ఇంగ్లండ్ తరఫున జోష్ టంగ్ 8వ ఓవర్ వేస్తున్నాడు. నాలుగో బంతి యశస్వి జైస్వాల్ ప్యాడ్‌కు తగిలింది. దీంతో ఇంగ్లండ్ గట్టిగా అప్పీల్ చేసింది. అంపైర్ యశస్వి జైస్వాల్‌ను ఔట్‌గా ప్రకటించారు. అయితే యశస్వి నాన్-స్ట్రైక్‌లో ఉన్న కేఎల్ రాహుల్‌తో చర్చించి డీఆర్ఎస్ తీసుకున్నారు. నిజానికి ఏ జట్టుకైనా 15 సెకన్లలోపు డీఆర్ఎస్ తీసుకోవాలి, కానీ ఇక్కడ యశస్వి జైస్వాల్ డీఆర్ఎస్ తీసుకోవడంలో కాస్త ఆలస్యం చేశాడు. అయినప్పటికీ అంపైర్ సమయానికి గమనించలేకపోయారు, కాబట్టి జైస్వాల్ డీఆర్ఎస్ కాల్‌ను అంగీకరించారు. కానీ ఇదంతా చూసిన బెన్ స్టోక్స్ ఆగ్రహానికి గురయ్యారు. సమయం ముగిసిన తర్వాత కూడా అంపైర్ డీఆర్ఎస్ ఇచ్చినందున ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ నేరుగా అంపైర్‌ల వద్దకు వెళ్లి వాగ్వాదానికి దిగారు. కానీ అంపైర్లు స్టోక్స్ మాట వినలేదు. డీఆర్ఎస్ తీసుకున్నప్పటికీ యశస్వి జైస్వాల్ తన వికెట్‌ను కాపాడుకోలేకపోయాడు. థర్డ్ అంపైర్ కూడా యశస్వి జైస్వాల్ ను ఎల్బీడబ్ల్యూగా ప్రకటించారు. మూడో రోజు ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 407 పరుగులకే ముగిసింది. ఇంగ్లండ్ తరఫున బ్యాటింగ్ చేస్తూ జేమీ స్మిత్ అత్యధికంగా 184 పరుగులు చేశాడు. దీంతో పాటు హ్యారీ బ్రూక్ 158 పరుగులు చేశాడు. టీమిండియా తరఫున మహ్మద్ సిరాజ్, ఆకాష్ దీప్ అద్భుతంగా బౌలింగ్ చేశారు. మహ్మద్ సిరాజ్ 19.3 ఓవర్లలో 70 పరుగులిచ్చి అత్యధికంగా 6 వికెట్లు పడగొట్టారు. దీనితో పాటు ఆకాష్ దీప్ 20 ఓవర్లలో 88 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీశాడు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి టీమిండియా 244 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది. ప్రస్తుతం కేఎల్ రాహుల్ 28, కరుణ్ నాయర్ 7 పరుగులతో నాటౌట్‌గా ఉన్నారు.

## చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ



ఇంగ్లండ్ గడ్డపై టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ దుమ్మురేపుతున్నాడు. ఇంగ్లండ్ అండర్ 19 జట్టుతో జరుగుతున్న యూత్ వన్డే సిరీస్‌లో భారత్ అండర్ 19 జట్టు తరఫున బరిలోకి దిగిన వైభవ్ సూర్యవంశీ సరికొత్త చరిత్రను లిఖించాడు. యూత్ వన్డే క్రికెట్ చరిత్రలోనే అత్యంత వేగంగా సెంచరీ బాదిన బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో పాకిస్థాన్ బ్యాటర్ కమ్రాన్ గులామ్ పేరిట ఉన్న ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డ్‌ను అధిగమించాడు. 2013లో ఇంగ్లండ్ అండర్ 19 జట్టుతో జరిగిన మ్యాచ్‌లో కమ్రాన్ గులామ్ 53 బంతుల్లో శతకం సాధించాడు. తాజాగా 52 బంతుల్లో వైభవ్ సూర్యవంశీ సెంచరీ బాది ఈ 12 ఏళ్ల రికార్డ్‌ను అధిగమించాడు. భారత్ తరఫున రాజ్ అంగద్ బవా.. ఉగాండపై 69 బంతుల్లో సెంచరీ చేశాడు. వైభవ్ తాజా శతకంతో ఈ రికార్డ్ కూడా బద్దలైంది.ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా శనివారం జరిగిన నాలుగో మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో వైభవ్ 78 బంతుల్లో 13 ఫోర్లు, 10 సిక్సర్లతో 143 పరుగులు చేశాడు. అతని ధాటికి ఈ మ్యాచ్‌లో టీమిండియా 28 ఓవర్లలోనే 234 పరుగులు చేసింది.ఈ మ్యాచ్‌లో టీమిండియా టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. కెప్టెన్ ఆయుష్ మాత్రేతో కలిసి ఓపెనర్‌గా బరిలోకి దిగిన వైభవ్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడాడు. ఆయుష్ మాత్రే(5) విఫలమైనా.. విహాన్ మల్హోత్రాతో కలిసి చెలరేగాడు. భారీ సిక్సర్లతో 24 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న వైభవ్.. అనంతరం మరింత దూకుడుగా ఆడి 52 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దూకుడుగా ఆడుతున్న అతన్ని బెన్ మెయెస్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో రెండో వికెట్‌కు నమోదైన 219 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. వైభవ్ ఔటైన తర్వాత భారత్ స్కోర్ నెమ్మదించింది. క్రీజులోకి వచ్చిన రాహుల్ కుమార్(0), హర్వన్ష్ పంగాలియా(0) డకౌటయ్యారు. అభిజ్ఞాన్ కుందుతో కలిసి విహాన్ మల్హోత్ర ఆచితూచి ఆడుతున్నాడు.

## సంజూ శాంసన్‌పై కాసుల వర్షం

### రూ.26.60 లక్షలకు కొచ్చి బ్లూ టైగర్స్ కొనుగోలు



ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్‌గా ఉన్న సంజూ శాంసన్‌పై డబ్బుల వర్షం కురిసింది. కేరళ క్రికెట్ లీగ్(%ఖజూ%) రెండో సీజన్‌లో సంజూ శాంసన్ అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచారు. ఈ దిగ్గజ ఆటగాడిని కొచ్చి బ్లూ టైగర్స్ రూ. 26.60 లక్షలకు కొనుగోలు చేసింది. సంజూ శాంసన్ బేస్ ధర రూ. 3 లక్షలు కావడం విశేషం. కొచ్చి జట్టు సంజూ శాంసన్‌ను రికార్డు ధరకు కొనుగోలు చేసి తమ జట్టులో చేర్చుకుంది. కొచ్చి జట్టు ఆయన్ను రికార్డు ధరకు కొనుగోలు చేసి తమ జట్టులో చేర్చుకుంది. ఈ ఫ్రాంచైజీ రూ. 50 లక్షల బిడ్డింగ్‌లో సగానికి పైగా మొత్తాన్ని సంజూ శాంసన్‌పైనే ఖర్చు చేసింది. ఇది కేరళలో సంజూ శాంసన్ ఎంత పెద్ద ఆటగాడో తెలియజేస్తోంది. వేలం సమయంలో ఒక దశలో త్రిస్సూర్ టైటాన్స్ జట్టు సంజూ శాంసన్ కోసం పోటీ పడింది. వారు రూ. 20 లక్షలు బిడ్ చేశారు, కానీ ఆ తర్వాత కొచ్చి బ్లూ టైగర్స్ అందరినీ ఆశ్చర్యపరుస్తూ బిడ్‌ను పెంచి సంజూ శాంసన్‌ను తమ సొంతం చేసుకుంది.తిరువనంతపురంలో జరిగిన వేలంలో అన్ని జట్ల బిడ్డింగ్ మొత్తం రూ. 50 లక్షలు. అంటే ఒక జట్టు గరిష్టంగా రూ. 50 లక్షలు మాత్రమే ఖర్చు చేయగలదు. ఈ పరిస్థితుల్లో కొచ్చి బ్లూ టైగర్స్ తమ సగానికి పైగా డబ్బును సంజూ శాంసన్‌పైనే ఖర్చు చేసింది. ఈ నిర్ణయం అభిమానులను ఆశ్చర్యపరుస్తోంది, కానీ సంజూ శాంసన్ స్థాయిని బట్టి ఏ జట్టు అయినా ఆయన కోసం ఇలా చేయడానికి సిద్ధంగా ఉంటుంది. ఇప్పుడు ఈ సీజన్‌లో కొచ్చి బ్లూ టైగర్స్ కోసం సంజూ శాసన్ ఏం చేస్తాడో చూడాలి.సంజూ శాంసన్‌తో పాటు కేరళ సహచరుడు విష్ణు వినోద్ పైనా భారీగా డబ్బు కురిసింది. ఆయన ఈ సీజన్‌లో రెండో అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచారు. ఆయన్ను ఆరీస్ కొల్లం రూ. 13.8 లక్షలకు కొనుగోలు చేసింది. అలాగే జలజ్ సక్సేనాను అలప్పీ రిపుల్స్ రూ. 12.4 లక్షలకు తమ జట్టులో చేర్చుకుంది.సంజూ శాంసన్ చివరిసారిగా ఐపీఎల్ 2025లో కనిపించాడు. 18వ సీజన్‌లో గాయం కారణంగా సంజూ చాలా మ్యాచ్‌లు ఆడలేకపోయాడు. సంజూ శాంసన్ అందుబాటులో లేకపోవడంతో ఆల్‌రౌండర్ రియాన్ పరాగ్ రాజస్థాన్ రాయల్స్‌కు నాయకత్వం వహించాడు. ఐపీఎల్ 2025లో సంజూ శాంసన్ 9 మ్యాచ్‌లలో 36 సగటుతో, 140 స్ట్రైక్ రేట్‌తో ఆయన 285 పరుగులు చేశాడు. ఇప్పుడు సంజూ శాంసన్ మరోసారి సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిపిస్తూ కనిపించనున్నాడు.సంజూ శాంసన్ టీ20 క్రికెట్‌లో దూకుడుగా ఆడే ఓపెనర్‌లలో ఒకరు. తన కెరీర్‌లో ఈ కుడిచేతి వికెట్ కీపర్- బ్యాటర్ 304 మ్యాచ్‌లలో 29.68 సగటుతో 7629 పరుగులు చేశాడు. సంజూ శాంసన్ బ్యాట్ నుంచి 6 సెంచరీలు, 48 అర్ధ సెంచరీలు వచ్చాయి.



## అద్భుతంగా రాణించిన మహమ్మద్ సిరాజ్

ప్రస్తుతం భారత్, ఇంగ్లాండ్ మధ్య రెండో టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. భారత్ 244 పరుగుల ఆధిక్యంలో ఉంది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత జట్టు 587 పరుగులు చేసి ఇంగ్లాండ్‌ను తొలి ఇన్నింగ్స్‌లో 407 పరుగుల వద్ద నిలిపింది. మొహమ్మద్ సిరాజ్ చిచ్చుర పిడుగులా ఇంగ్లీష్ జట్టుపై విరుచుకుపడ్డాడు. 19.3 ఓవర్లలో కేవలం 70 పరుగులకు 6 వికెట్లు పడగొట్టాడు. సిరాజ్ ఇప్పటివరకు భారత్ తరపున 37 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 102 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లాండ్‌పై అద్భుతంగా బౌలింగ్ చేయడం ద్వారా సిరాజ్ తన కెరీర్‌లో నాలుగో 5 వికెట్ల ఘనతను సాధించాడు. సిరాజ్ గతంలో ఆస్ట్రేలియా, వెస్టిండీస్, దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లలో ఐదు వికెట్లు తీసిన ఘనతను సాధించాడు. 4 సంవత్సరాల క్రితం బ్రిస్బేన్‌లో ఆస్ట్రేలియాపై తొలిసారిగా ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టాడు.జూలై 2023లోనూ మొహమ్మద్ సిరాజ్ వెస్టిండీస్‌పై అద్భుతంగా రాణించి 5 వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత సిరాజ్ 2024 జనవరిలో దక్షిణాఫ్రికాపై కేవలం 15 పరుగులకు 6 వికెట్లు తీసుకున్నాడు. ఇప్పటివరకు అతని టెస్ట్ కెరీర్‌లో ఇవి అత్యుత్తమ గణాంకాలు. ఇప్పుడు మియాన్ భాయ్ ఇంగ్లాండ్‌పై కూడా తన బౌలింగ్ సత్తాను మరోసారి చాటుకున్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్‌లో సిరాజ్ ఓపెనర్ జాక్ క్రౌలీని పెవిలియన్‌కు పంపించాడు. జో రూట్, బెన్ స్టోక్స్ వంటి దిగ్గజ బ్యాట్స్‌మెన్ వికెట్లను టపా టపా పడగొట్టాడు. హైదరాబాద్ కు చెందిన ఈ ఫాస్ట్ బౌలర్ షోయబ్ బషీర్, బ్రైడాన్ కార్స్, జోష్ టంగ్‌లను కూడా తన ప్రదర్శనతో మోకరిల్లేలా చేశాడు.తొలి ఇన్నింగ్స్‌లో స్కోరు బోర్డులో 587 పరుగులు నమోదు చేయడం ద్వారా భారత జట్టు మ్యాచ్‌పై తన పట్టును బలోపేతం చేసుకుంది. ఇంగ్లాండ్ బ్యాటింగ్‌కు దిగినప్పుడు, వారు కేవలం 85 పరుగులకే 5 వికెట్లు కోల్పోయారు. అయితే, హ్యారీ బ్రూక్ , జేమీ స్మిత్ దూకుడుగా బ్యాటింగ్ చేసి ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌ను తిరిగి ట్రాక్‌లోకి తెచ్చారు. ఇంగ్లీష్ జట్టు 407 పరుగులకు ఆలౌట్ అయింది. మూడో రోజు ముగిసే సమయానికి భారత్ తన రెండో ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ నష్టానికి 64 పరుగులు చేసింది. ప్రస్తుతం భారత్ 244 పరుగుల ఆధిక్యంలో ఉంది. నాల్గవ రోజు వారు బ్యాటింగ్‌కు దిగినప్పుడు, ఇంగ్లాండ్‌కు భారీ లక్ష్యాన్ని అందించడమే వారి లక్ష్యం.



## ఉత్కంఠ పోరులో భారత మహిళల జట్టు పరాజయం

### ఇంగ్లాండ్ 5 పరుగుల తేడాతో విజయం


ఇంగ్లాండ్ జట్టుతో లండన్ వేదికగా జరిగిన మూడో టీ20లో భారత మహిళల జట్టు పరాజయాన్ని చవిచూసింది. చివరి వరకు నువ్వా నేనా అన్నట్లు సాగిన ఉత్కంఠ పోరులో భారత్‌పై ఇంగ్లాండ్ పైచేయి సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టుపై ఇంగ్లాండ్ 5 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ ఓపెనర్లు సోఫియా డంక్లీ 75 పరుగులు, వ్యాట్ హాడ్జ్ 66 పరుగులతో అద్భుతంగా రాణించారు. భారత బౌలర్లలో అరుంధతీ రెడ్డి, దీప్తి శర్మలు తలో 3 వికెట్లు పడగొట్టగా.. శ్రీ చరణి 2, రాధా యాదవ్ ఒక వికెట్ తీశారు.ఆ తర్వాత 172 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ బరిలోకి దిగిన టీమిండియా 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 166 పరుగులు మాత్రమే చేసింది. చివరి 2 ఓవర్లలో టీమిండియా విజయానికి 20 పరుగులు అవసరం కాగా.. 19వ ఓవర్లో 8 పరుగులు వచ్చాయి. చివరి ఓవర్‌లో టీమిండియా విజయానికి 12 పరుగులు అవసరమయ్యాయి. క్రీజులో హర్మన్ ప్రీత్ కౌర్ ఉండడంతో విజయం భారత్‌దే అని అంతా భావించారు. కానీ చివరి ఓవర్ వేసిన ఇంగ్లండ్ పేసర్ లారెన్ బెల్ అద్భుతంగా బౌలింగ్ చేసి తొలి 5 బంతుల్లో 6 పరుగులు మాత్రమే ఇచ్చింది. చివరి బంతికి 6 రన్స్ అవసరం కాగా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ క్యాచ్ ఔటైంది. ఈ క్రమంలో భారత్ 5 పరుగుల తేడాతో పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది.భారత బ్యాటర్లలో ఓపెనర్లు స్మృతి మంధాన(49 బంతుల్లో 56) అర్ధ శతకం బాదగా.. షఫాలీ వర్మ(27 బంతుల్లో 47) చెలరేగిపోయింది. జెమీమా రోడ్రిగ్స్(20), హర్మన్ ప్రీత్ కౌర్(23) పరుగులు చేశారు. టీమిండియా ఇప్పటికే రెండు మ్యాచ్ ల్లో విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో విజయం సాధిస్తే సిరీస్ కైవసం చేసుకుని ఉండేది. ఇంగ్లండ్ బౌలర్లలో లారెన్ ఫైలర్ రెండు వికెట్లు తీయగా.. ఎకిలిస్టోన్, వాంగ్ తలో వికెట్ సాధించారు. ఇరు జట్ల మధ్య నాలుగో టీ20 ఈ నెల 9న మాంచెస్టర్ వేదికగా జరగనుంది.



# శేఖర్ కమ్ములతో సినిమా.. పవర్‌ఫుల్ పాత్రలో సమంత!

"శేఖర్ కమ్ములతో సినిమా చేయాలని ఉంది. హీరోయిన్లకు ఆయన మంచి పాత్రలు రాస్తారు" అన్నట్లుగా ఓ సందర్భంలో సమంత పేర్కొన్నారు. ఇప్పుడు ఆ సమయం ఆసన్నమైనట్లు తెలుస్తోంది. ఇటీవల నాగార్జున%-%ధనుష్‌తో 'కుబేర' వంటి హిట్ మూవీ ఇచ్చిన శేఖర్ కమ్ముల.. తదుపరి ఒక ఫిమేల్ ఓరియంటెడ్ సినిమా చేయాలనుకుంటున్నారని సమాచారం. ఈ చిత్రంలో సమంత కథానాయికగా నటిస్తారనే టాక్ వినిపిస్తోంది. ఒక బలమైన అంశం చుట్టూ తిరిగే ఈ చిత్రంలో కథానాయిక పాత్ర చాలా వపర్‌ఫుల్‌గా ఉంటుందట. ఇదిలా ఉంటే నాని హీరోగా శేఖర్ కమ్ముల ఓ సినిమా చేయనున్నారనే వార్త వచ్చిన విషయం తెలిసిందే. "ఈ సినిమాకి సంబంధించిన చర్చ ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. పూర్తి స్క్రిప్ట్ రెడీ అయ్యాక ఈ సినిమా గురించిన వివరాలను షేర్ చేస్తాను" అని ఆ మధ్య శేఖర్ కమ్ముల స్పష్టం చేశారు. ఈలోపు సమంతతో ఆయన సినిమా చేయనున్నారనే వార్త తెరపైకి వచ్చింది. మరి... శేఖర్ కమ్ముల దర్శకత్వంలో నెక్స్ట్ రానున్న సినిమా ఏంటి? అది హీరో ఓరియంటెడ్ మూవీనా? లేక హీరోయిన్ ఓరియంటెడా? ఎవరు నటిస్తారు? అనేది తెలియాలంటే కొన్నాళ్లు వేచి చూడక తప్పదు.

# రాజాసాబ్ ముగింపులో ప్రభాస్



కథానాయకుడు ప్రభాస్ 'ది రాజాసాబ్' చిత్రీకరణను ముగించే పనిలో ఉన్నారు. అలాగే ప్రభాస్‌తో హను రాఘవపూడి చేస్తోన్న చిత్రాన్ని చకచకా పరుగులు పెట్టిస్తున్నారు. ఇక ఇప్పుడు మరోవైపు 'స్పిరిట్'ను పట్టాలెక్కించేందుకు జోరుగా సన్నాహాలు చేసుకుంటున్నారు. 'యానిమల్' విజయం తర్వాత సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న బహుభాషా చిత్రమిది. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ--సిరీస్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. త్రిప్తి దిమ్రి కథానాయిక. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమాని సెప్టెంబరు నుంచి సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు- సమాచారం. ఇప్పటికే దీని కోసం ప్రభాస్ బల్క్ డేట్స్ కేటాయించినట్లు- సమాచారం ప్రస్తుతం దీనికి తగ్గట్లు-గానే పూర్వ నిర్మాణ పనుల్ని వేగవంతం చేసినట్లు తెలిసింది. హైఓల్టేజ్ కాప్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో ప్రభాస్ శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. దీన్ని తొమ్మిది భాషల్లో ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి విడుదల చేయనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్.



## ఐశ్వర్-అభిషేక్ బచ్చన్‌ల

# విడాకుల పుకార్లు

### రూమర్స్‌ను మేము పట్టించుకోమన్న అభిషేక్

కొన్ని రోజులుగా అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ విడాకులు అంటూ నానా రకాల రూమర్స్ వస్తున్నాయి. కానీ వాటిపై వీరిద్దరూ స్పందించట్లేదు. తరచూ వీరిద్దరూ వేర్వేరుగా కనిపిస్తుండటంతో ఈ రూమర్లు మరింత పెరుగుతున్నాయి. తాజాగా అభిషేక్ బచ్చన్ వీటిపై ఇన్ డైరెక్ట్ గా స్పందించాడు. సోషల్ మీడియాలో వచ్చే వాటిని మా ఇంట్లో పెద్దగా పట్టించుకోం. కేవలం వర్క్ గురించి మాత్రమే మేం డిస్కస్ చేసుకుంటాం. ఖాళీగా ఉంటే అందరం కుటుంబ విషయాలను పంచుకుంటాం. మా అమ్మ, నా భార్య బయటి విషయాలను ఇంట్లోకి అస్సలు తీసుకురారు. బయట ఎన్ని రకాల రూమర్లు వచ్చినా వారు పెద్దగా పట్టించుకోరు. రీసెంట్ గా ఇలాంటివి మా గురించి ఎక్కువగా వస్తున్నాయి అంటూ అభిషేక్ పరోక్షంగా తమ విడాకుల రూమన్స్‌పై తెలిపాడు. మా కుటుంబం అంతా చాలా సంతోషంగా ఉన్నాం. ఎలాంటి సమస్యలు లేవు. నేను ఐశ్వర్యరాయ్ ను స్విట్జర్ లాండ్ లో 1995లో ఫస్ట్ -టైమ్ కలిశాను. అప్పుడే ఆమె నాకు ఎంతో నచ్చింది. ఫస్ట్ టైమ్ మేం డిన్నర్ కు వెళ్లాం. అప్పటి నుంచే ఇద్దరి మధ్య క్లోజ్ నెస్ పెరిగింది. ఆమె వ్యక్తిత్వం అంటే నాకు ఎంతో ఇష్టం. మా నాన్నగారి సినిమాల్లో నటిస్తుందని తెలిసి ఇంకా సంతోషించాను. మెల్లిమెల్లిగా ఇద్దరం ఒకరికొకరం అర్థం అయ్యాం. మా ఇద్దరి మధ్య అప్పుడు ఎంత ప్రేమ ఉందో ఇప్పుడు కూడా అంతే ఉంది. ఎప్పటికీ మేమంతా కలిసే ఉంటాం. నా కూతురు ఆరాధ్య అంటే మాకు ఎంతో ఇష్టం. ఇప్పటికీ ఆమెకు ఫోన్ లేదు. ఆమె మా ఇంటి గౌరవాన్ని కాపాడుతోంది. ఆమె ఎదుగుదల పట్ల మేం ఎంతో సంతోషంగా ఉన్నాం. ఎప్పటికీ ఆమె వ్యక్తిత్వానికి మేం గౌరవం ఇస్తూనే ఉంటాం అని చెప్పారు అభిషేక్ బచ్చన్.

# ఓ భామ అయ్యో రామ అంటోన్న సుహాస్ ..

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళు_తున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధ దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. జులై 11న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రం నుంచి తాజాగా మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.ట్రైలర్ చూస్తుంటే.. ఇదొక క్యూట్ అండ్ ఎంటర్-టైనింగ్ లవ్‌స్టోరీలా అనిపిస్తుంది. ట్రైలర్‌లోని ప్రతి ఫ్రేమ్ కలర్‌ఫుల్‌గా ఉంది. సుహాస్ ఎంతో ఎనర్జీగా కనిపించాడు. హీరోయిన్ మాళవిక, హీరో సుహాస్ మధ్య వచ్చే సన్నివేశాలు ఎంతో వినోదాన్ని పంచాయి. ఇక ఈ చిత్రంలో దర్శకులు హరీశ్ శంకర్, మారుతి అతిథి పాత్రల్లో మెరవబోతున్నారు.



# ఫిష్ వెంకట్‌కు ప్రభాస్ సాయంఅంటూ ప్రచారం



### అదంతా ఉత్తిదే అని కొట్టి పారేసిన కుటుంబం

తన భర్త ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తోందని, దీనస్థితిలో ఉన్న తమను ఆదుకోవాలంటూ నటుడు ఫిష్ వెంకట్ భార్య సువర్ణ కోరుతున్నారు. వెంకట్ నాలుగేళ్లుగా రెండు కిడ్నీలూ చెడిపోవడంతో డయాలసిస్ ద్వారా చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆయన బోడుప్పల్‌లోని ఆర్బీఎం ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. అయితే వెంకట్ ఆరోగ్య పరిస్థితిపై నటుడు ప్రభాస్ స్పందించి రూ.50లక్షలు ఆర్థిక సాయం అందించారని వస్తున్న వార్త అవాస్తవమని ఆయన భార్య సువర్ణ తెలిపారు. ప్రభాస్‌కు ఈ విషయం తెలియక పోవచ్చని.. తెలిస్తే తమకు తప్పకుండా సాయం చేస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సినీ పెద్దలు, దాతలు ముందుకు వచ్చి తన భర్తను కాపాడాలని కోరారు. తీవ్ర అనారోగ్యంతో టాలీవుడ్ సహాయ నటుడు ఫిష్ వెంకట్ ప్రస్తుతం కిడ్నీ సంబంధిత సమస్యలతో ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఆయనకు తప్పనిసరిగా కిడ్నీ మార్పిడి చేయాల్సి ఉండగా... ఆపరేషన్‌కు రూ.50 లక్షల వరకూ ఖర్చవుతుందని వైద్యులు తెలియజేశారు. అయితే ఎవరైనా దాతలు ఉంటే సాయం చేయాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. వెంకట్ కుమార్తె సహా కుటుంబ సభ్యులు ఇప్పటికే పలుమార్లు ఆర్థిక సహాయం కోరినప్పటికీ, సినీ పరిశ్రమ నుంచి పెద్దగా స్పందన రాలేదట. కుటుంబం చేసిన విజ్ఞప్తికి గబ్బర్ సింగ్ గ్యాంగ్ (కొంతమంది సహనటులు) మాత్రమే స్పందించారని, మిగిలిన వారు ఎవరు కూడా రెస్పాండ్ కాలేదని వార్తలు వచ్చాయి. అయితే ప్రముఖ హీరో ప్రభాస్ ఫిష్ వెంకట్‌కు రూ. 50 లక్షల సాయం ప్రకటించారని స్థానిక, జాతీయ మీడియాల్లో వార్తలు వచ్చాయి.ఆపరేషన్‌కి కావల్సిన సాయం అందిస్తామని ప్రభాస్ టీం నుండి ఒకరు కాల్ చేసినట్టు జోరుగా ప్రచారాలు అయితే నడిచాయి. దీనిపై కొందరు ప్రభాస్ టీమ్‌ని వివరణ కోరగా, తాము కాల్ చేయలేదని, ఏదైన విషయం ఉంటే మీడియా ద్వారా తెలియజేస్తామని అన్నారట. దీంతో ప్రభాస్ సాయంకి సంబంధించి వచ్చిన వార్తలు అన్నీ ఫేక్ అని తేలింది. కుటుంబ సభ్యులు ఒక కిడ్నీని దానం చేయాలన్నా కూడా వారిది మ్యాచ్ కావడం లేదట. నా తండ్రి రక్తం గ్రూపు నాది మ్యాచ్ కాకపోవడంతో డాక్టర్స్ తిరస్కరించారు. నాన్న తమ్ముడి బ్లడ్ గ్రూప్ మ్యాచ్ అయినా కూడా ఆయనకు పలు అనారోగ్య సమస్యలు ఉన్నాయి. దాతలు ఎవరైనా ఉన్నారేమోనని డోనర్ సంస్థలను సంప్రదిస్తున్నాం అని కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఫిష్ వెంకట్ విలన్, హాస్య పాత్రలతో ప్రేక్షకులకి మంచి వినోదాన్ని పంచారు.. గబ్బర్ సింగ్, బన్నీ, దిల్, నాయక్, అత్తారింటికి దారేది, డీజే టిల్లు, అదుర్స్, ఢీ, మిరపకాయ్ వంటి హిట్ సినిమాలలో నటించి మంచి పేరు తెచ్చుకున్నారు. ఇటీ-వల ఆహాలో రిలీజ్ అయిన 'కాఫీ విత్ ఎ కిల్లర్' మూవీలో కూడా నటించి అలరించారు. అలాగే, 'మా వింత గాధ వినుమా' మూవీలో కనిపించి సందడి చేశారు.



Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463